FOR ADS.......
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :114 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ ఆదివారం- 14 -డిసెంబర్ - 2025

# అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్ల పునరుద్ధరణ



4,929 మంది లబ్ధిదారులకు తిరిగి ప్రయోజనం
నెలకు రూ.5 వేల చొప్పున సాయం
అందించేందుకు నిర?యం
త్వరలో దరఖాస్తుల స్వీకరణకు
చర్యలు చేపట్టిన అధికారులు
గత ప్రభుత్వం రద్దు చేసిన పథకాన్ని తిరిగి
ప్రారంభిస్తున్న సీఆర్‌డీఏ

# బస్తర్ ఒలింపిక్స్'లో 761 మంది మాజీ మావోయిస్టులు



సత్తా చాటేందుకు క్రీడాకారులుగా బరిలోకి
'బస్తర్ ఒలింపిక్స్'లో క్రీడాకారులుగా మాజీ మావోయిస్టులు
పోటీల్లో పాల్గొంటున్న ఒక్కో మావోయిస్టు వెనుక ఒక్కో ఫ్లాష్ బ్యాక్
నాడు అడవుల్లో ప్రాక్టీస్‌తో రాటుదేలారు

ఢిల్లి : ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతం ఒకప్పుడు మావోయిస్టుల కంచుకోట. డివిజన్ స్థాయి 'బస్తర్ ఒలింపిక్స్' క్రీడాపోటీలు డిసెంబరు 11న జగదల్‌పూర్‌లో ప్రారంభమయ్యాయి. బస్తర్ ప్రాంతం పరిధిలోని వివిధ జిల్లాల నుంచి వేలాది మంది అథ్లెట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. జనజీవన స్రవంతిలో కలిసిపోయిన 761 మంది మాజీ మావోయిస్టులు కూడా ఈ అథ్లెట్ల జాబితాలో ఉండటం విశేషం. వీరిలో చాలామంది మహిళలు సైతం ఉన్నారు. మిగతా..2లో

## 400 ఎకరాల కోసం అలైన్‌మెంట్ చేంజ్..
## హరీశ్‌రావుపై కవిత తీవ్ర ఆరోపణలు



- బీఆర్ఎస్ ముఖ్య నేతలు, మాజీ ఎమ్మెల్యేలపై విరుచుకుపడుతూ ముందుకెళ్తున్నారు.
- భూముల వాల్యూ పెరిగేందుకు ఆ ఫామ్‌హౌస్ పక్కనుంచే పోయేలా అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు.

హైదరాబాద్: తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత జిల్లా పర్యటన జోరుగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆమె బీఆర్ఎస్ ముఖ్య నేతలు, మాజీ ఎమ్మెల్యేలపై విరుచుకుపడుతూ ముందుకెళ్తున్నారు. మిగతా..2లో

# బీఆర్ఎస్‌లో పెరుగుతున్న అంతర్గత అగ్ని...

బీటీ బ్యాచ్' అనే వ్యాఖ్యలతో చెలరేగిన రాజకీయ తుఫాన్
కవిత టార్గెట్‌గా బీఆర్ఎస్ ఫైర్..
హైదరాబాద్ ఎమ్మెల్యేలపై వ్యాఖ్యలతో రాజకీయ రచ్చ..
కేసీఆర్ వారసత్వం చుట్టూ రాజకీయ ఘర్షణ...



తెలంగాణ.డిసెంబర్13 : మాజీ ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ పార్టీపై చేస్తున్న తీవ్ర విమర్శలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. ఒకప్పుడు పార్టీకి కీలక నేతగా ఉన్న కవిత ఇప్పుడు బీఆర్ఎస్‌నే లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం, ముఖ్యంగా హైదరాబాద్ ఎమ్మెల్యేలను 'బీటీ బ్యాచ్'గా అభివరి?ంచడం పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు బహిరంగంగా ఎదురుదాడికి దిగారు. అందులో భాగంగానే కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృషా?రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి.కవిత విమర్శలు కేవలం వ్యక్తిగత స్థాయిలో కాకుండా పార్టీ చరిత్ర, ఉద్యమ నేపథ్యం, నేతల పాత్రను ప్రశ్నించే స్థాయికి వెళ్లడంతో బీఆర్ఎస్ శిబిరం దూకుడు పెంచింది. తెలంగాణ ఉద్యమంలో పని చేయకుండానే కొందరు మిగతా..2లో

## పంచాయతీ ఎన్నికల ఫలితాలపై స్పందించిన ఈటల రాజేందర్



- స్థానిక ఎన్నికల ఫలితాలు అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయన్న ఈటల
- కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ 50 శాతం సీట్లు కూడా గెలవలేదని విమర్శ
- కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్
- ప్రజా సమస్యలను పక్కన పెట్టి మెస్సీతో ముఖ్యమంత్రి మ్యాచ్ ఆడుతున్నారని మండిపాటు

## కోల్‌కతాలో మెస్సీ ఈవెంట్ గందరగోళంపై ఏఐఎఫ్‌ఎఫ్ ప్రకటన



- కోల్‌కతా మెస్సీ ఈవెంట్‌తో తమకు సంబంధం లేదని స్పష్టం చేసిన ఏఐఎఫ్‌ఎఫ్
- ఇది ఓ ప్రైవేట్ పీఆర్ ఏజెన్సీ నిర్వహించిన కార్యక్రమమని వెల్లడి
- తమ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని ప్రకటన
- ఘటనపై విచారణకు జ్యుడీషియల్ కమిటీ ఏర్పాటు చేసిన బెంగాల్ సీఎం

## హైదరాబాదులో మెస్సీ మేనియా...
# నగరానికి చేరుకున్న రాహుల్ గాంధీ

- రాహుల్‌కు ఘన స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి
- నగరంలో ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ సందడి
- మెస్సీ మ్యాచ్ వీక్షించేందుకే రాహుల్ పర్యటన



ఢిల్లి : ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ఆటను ప్రత్యక్షంగా వీక్షించేందుకు దేశవ్యాప్తంగా క్రీడాభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో, హైదరాబాద్‌లో నెలకొన్న 'మెస్సీ మేనియా' వాతావరణం మధ్య కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారం సాయంత్రం నగరానికి చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి విచ్చేసిన రాహుల్ గాంధీకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వారు విమానాశ్రయం నుంచి కలిసి బయలుదేరారు.

## తిరువనంతపురం కార్పొరేషన్‌లో విజయం
# కేరళ రాజకీయాల్లో కీలక మలుపన్న మోదీ

- కేరళలో వామపక్ష పార్టీలకు ఎదురుదెబ్బ
- 45 ఏళ్ల తరువాత తిరువనంతపురంలో ఓటమి


వివరాలు 2లో..

ఢిల్లి : కేరళలోని తిరువనంతపురం కార్పొరేషన్?లో ఎన్?డీఏ విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది కేరళ రాజకీయాల్లో ఒక 'కీలక మలుపు' అని అభివరి?ంచారు. ఈ అదుతే విజయాన్ని సాధించినందుకు ఆయన కేరళ బీజేపీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ కార్యకర్తలే పార్టీకి బలం అని, వారందరి పట్ల తాను గర్వపడుతున్నానని అన్నారు. "ధన్యవాదాలు తిరువనంతపురం. ఈ కార్పొరేషన్?లో బీజేపీ, ఎన్?డీఏలకు లభించిన తీర్పు కేరళ రాజకీయాల్లో కీలక మలుపు. కేరళ అభివృద్ధి ఆకాంక్షలను బీజేపీ మాత్రమే నెరవేర్చగలదని ప్రజలు విశ్వసించారు. అందుకే మా పార్టీ ఈ నగరం అభివృద్ధికి కృషి చేస్తుంది. ప్రజల జీవన సౌలభ్యాన్ని మరింత పెంచుతుంది. కేరళలో తరతరాలుగా క్షేత్రస్థాయిలో పనిచేస్తూ, బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ విజయాన్ని వాస్తవరూపంలోకి తెచ్చిన కార్యకర్తల కృషిని, పోరాటాలను గుర్తుంచుకోవాల్సిన

## సంతకాల పత్రాలను గవర్నర్‌కు సమర్పించనున్న జగన్



- కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైసీపీ నిరసన
- కోటి సంతకాల సేకరణ కార్యక్రమంపై డీజీపీకి లేఖ

అమరావతి : రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ తన ఉద్యమాన్ని ఉద్ధృతం చేసింది. ఇందులో భాగంగా చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమానికి సంబంధించి వాహన ర్యాలీలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర డీజీపీకి అధికారికంగా లేఖ రాసింది. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఈ మేరకు డీజీపీకి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సేకరించిన కోటి సంతకాల పత్రాలు ఈ నెల 10వ తేదీన జిల్లా కేంద్రాలకు చేరుకున్నాయి. మిగతా..2లో

## రాష్ట్ర, దేశ రాజకీయాల్లో
# ఎన్టీఆర్ ముద్ర శాశ్వతం

ఎన్టీఆర్ చారిత్రక పోరాటానికి స్వర రూపం..
ఘనంగా ఆడియో బుక్ విడుదల
హాజరైన ఎన్టీఆర్ కుమార్తె పురందేశ్వరి
ఎన్టీఆర్ ముద్ర శాశ్వతమైనది, విశిష్టమైనదని వెల్లడి
సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ పేరు నిలిచిపోతుందని ఉద్ఘాటన



హైదరాబాద్ : రాష్ట్ర, దేశ రాజకీయాల్లో నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) ముద్ర శాశ్వతమైనదని, సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ జీవితంలోని చారిత్రక ఘట్టమైన '1984 ఆగస్టు ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం'పై విక్రమ్ పూల రచించిన 'సజీవ చరిత్ర' పుస్తకం ఆడియో వెర్షన్ ను ఆమె ఆవిష్కరించారు. జయప్రద ఫౌండేషన్, టీడీ జనార్దన్ నేతృత్వంలోని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ సంయుక్తంగా శనివారం హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో (%ఖీచీజజ%) ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాయి. ఈ సందరరేగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పురందేశ్వరి మాట్లాడుతూ, 1984 నాటి పరిరక్షణోద్యమం కేవలం ఎన్టీఆర్ జీవితంలోనే కాక, దేశ రాజకీయాల్లోనూ ఒక కీలక మలుపు అని అభివరి?ంచారు. ఆనాడు పార్టీ ఫిరాయింపులు, ప్రభుత్వాలను కూల్చే అనైతిక చర్యలు సర్వసాధారణంగా ఉండేవని, కానీ ఎన్టీఆర్ చేసిన పోరాటం వల్లే దేశంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం (1985 నాటి 52వ రాజ్యాంగ సవరణ) అమల్లోకి వచ్చిందని గుర్తుచేశారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటులో, ఆయన పేరిట నాణెం విడుదల చేయించడంలో తన వంతు కృషి చేసి, తండ్రి రుణం కొంతమేర తీర్చుకోగలిగానని

## ఉదయం వినతి.. సాయంత్రానికి
# రోడ్డు మంజూరు చేసిన పవన్ కళ్యాణ్..

ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ కెప్టెన్ దీపిక గ్రామంలోని రోడ్ల పరిస్థితిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇమిడియట్ యాక్షన్ తీసుకున్నారు. వెంటనే రోడ్డు మంజూరు చేశారు.




అమరావతి: ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును డిసెంబర్ 12వ తేదీ ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ సందరరేగా శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురం మండలంలోని మారుమూల గ్రామం తంబాళహట్టికి చెందిన జట్టు కెప్టెన్ దీపిక తన గ్రామం రోడ్ల పరిస్థితి వివరించి,

మొదటి పేజి తరువాయి

## హైదరాబాదులో మెస్సీ మేనియా...

# నగరానికి చేరుకున్న రాహుల్ గాంధీ

హైదరాబాద్‌లో జరగనున్న మెస్సీ ఫుట్‌బాల్ ఈవెంట్‌లో పాల్గొనేందుకే రాహుల్ గాంధీ పర్యటన ఖరారైంది. ఈ పర్యటన పూర్తిగా క్రీడలకు సంబంధించిందని, దీనికి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేశాయి. "రాజకీయాలకు అతీతంగా, ఈ రోజు పూర్తిగా క్రీడా స్ఫూర్తితో నిండి ఉంది. మనమంతా ఫుట్‌బాల్ ప్రేమికులం" అంటూ సోషల్ మీడియాలో పోస్టులు వెలువడ్డాయి. మెస్సీ వంటి ప్రపంచ స్థాయి ఆటగాడు హైదరాబాద్ రావడం, దానికి రాహుల్ గాంధీ వంటి జాతీయ నేత హాజరుకానుండటంతో నగరంలో ఫుట్‌బాల్ సందడి తారస్థాయికి చేరింది. ఈ కార్యక్రమానికి అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# కోల్‌కతాలో మెస్సీ ఈవెంట్ గందరగోళంపై ఏఐఎఫ్‌ఎఫ్ ప్రకటన

ఢిల్లీ : కోల్‌కతాలో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ పాల్గొన్న కార్యక్రమంలో జరిగిన గందరగోళం, నిర్వాహణ లోపాలపై అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్‌ఎఫ్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనతో తమకు ఎలాంటి సంబంధం లేదని శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఇది పూర్తిగా ఒక ప్రైవేట్ ఏజెన్సీ నిర్వహించిన కార్యక్రమమని, దీని గురించి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని తేల్చిచెప్పింది. "వివేకానంద యువ భారతి క్రీడాంగణంలో జరిగిన పరిణామాలపై మేము తీవ్ర ఆందోళన చెందుతున్నాము. ఇది ఒక ప్రైవేట్ పీఆర్ ఏజెన్సీ నిర్వహించిన కార్యక్రమం. దీని ప్రణాళిక, నిర్వహణ లేదా అమలులో ఏఐఎఫ్‌ఎఫ్‌కు ఎలాంటి పాత్ర లేదు. ఈ కార్యక్రమ వివరాలను మాకు తెలియజేయలేదు, మా నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు" అని ఏఐఎఫ్‌ఎఫ్ సోషల్ మీడియాలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. మెస్సీ తన 'గోట్ టూర్'లో భాగంగా సహచర అర్జెంటీనా ఆటగాడు రోడ్రిగో డి పాల్, ఉరుగ్వే సాకర్ స్టార్ లూయిస్ సువారెజ్ తో కలిసి కోల్‌కతా వచ్చాడు. తమ అభిమాన ఆటగాడిని చూసేందుకు వేలాది మంది అభిమానులు సాల్ట్ లేక్ స్టేడియానికి తరలివచ్చారు. అయితే, అధిక టికెట్ ధరలు, మెస్సీని చూసేందుకు సరైన ఏర్పాట్లు లేకపోవడంతో అభిమానుల ఉత్సాహం నిరాశగా మారింది. ఇది కాస్తా తీవ్ర గందరగోళానికి, విధ్వంసానికి దారితీసింది. ఈ పరిణామాలపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఈ ఘటనకు దారితీసిన నిర్వాహణ లోపాలపై విచారణ జరిపేందుకు కలకత్తా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి నేత ృత్వంలో ఒక జ్యుడీషియల్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ ఘటనతో అంతర్జాతీయ స్టార్లతో కూడిన కార్యక్రమాలకు భద్రత, జన నియంత్రణ అంశాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి.

# అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్ల పునరుద్ధరణ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలోని భూమిలేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం శు భవార్త చెప్పింది. గత ప్రభుత్వం నిలిపివేసిన పింఛన్ల పథకాన్ని పునరుద్ధరించాలని రాజధాని ప్రాంత అభివ ృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) నిర?యించింది. ఇటీవల జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర?యం తీసుకున్నారు. దీని ద్వారా 4,929 మంది పేదలకు నెలకు రూ.5 వేల చొప్పున పింఛను అందనుంది. రాజధాని కోసం భూసమీకరణ జరిగినప్పుడు, భూమి లేక ఉపాధి కోల్పోయిన పేదల కోసం ప్రభుత్వం ఈ పింఛన్ పథకాన్ని ప్రారంభించింది. అయితే, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు నిలిపివేయడంతో పాటు ఈ పింఛన్లను కూడా రద్దు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో, అమరావతి అభివ ృద్ధి పనులు తిరిగి ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలోనే పింఛన్లను పునరుద్ధరించాలని సీఆర్‌డీఏ నిర?యించింది. ఈ విషయంపై సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పింఛన్ల కోసం త్వరలోనే దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. గ్రామాల్లోని సీఆర్‌డీఏ కార్యాలయాల్లో గానీ, గ్రామసభల ద్వారా గానీ పేదలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ నిర?యంతో రాజధాని ప్రాంతంలోని వేలాది పేద కుటుంబాలకు ఆర్థికంగా ఊరట లభించనుంది.

# ఉదయం వినతి.. సాయంత్రానికి రోడ్డు మంజూరు చేసిన పవన్ కళ్యాణ్..

వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. గ్రామానికి రోడ్డు వేయాలని వినతి చేశారు. అయితే, తాను వెంటనే చర్యలు తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. దీపిక విజ్ఞప్తిని స్వీకరించిన పవన్ కళ్యాణ్ ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. గ్రామానికి నాణ్యమైన రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం విజ్ఞప్తి చేయగా.. ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చేలా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవడంతో దీపికతో పాటు ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో డిసెంబర్ 12వ తేదిన క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించారు. ఒక్కో క్రికెటర్‌కు రూ. 5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. అంతేకాకుండా, ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను కూడా అందించి వారిని ప్రత్యేకంగా సత్కరించారు.

## సంతకాల పత్రాలను గవర్నర్‌కు సమర్పించనున్న జగన్

ఈ పత్రాలను డిసెంబరు 15న తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించాల్సి ఉంది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రాల నుంచి తాడేపల్లి వరకు వాహన ర్యాలీలు నిర్వహించనున్నట్లు వైసీపీ తెలిపింది. ఈ ర్యాలీలు, సంతకాల పత్రాల రవాణా సజావుగా సాగేందుకు అనుమతి అవసరమని, దీని కోసం అన్ని జిల్లాల ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని లేళ్ల అప్పిరెడ్డి తన లేఖలో డీజీపీని కోరారు. తాడేపల్లికి పత్రాలు చేరుకున్న అనంతరం, డిసెంబరు 18న పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ గవర్నర్‌ను కలిసి ఈ సంతకాల పత్రాలను అధికారికంగా సమర్పిస్తారని లేఖలో పేర్కొన్నారు.

# పంచాయతీ ఎన్నికల ఫలితాలపై స్పందించిన ఈటల రాజేందర్

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. స్థానిక ఎన్నికలు సహజంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా ఉంటాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ 50 శాతం సీట్లు కూడా గెలవలేదని, కానీ గెలిచిన వారిలో చాలామందిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఆ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థమవుతుందని అన్నారు. తెలంగాణ జాగ ృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి వేతనాలు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్?బాల్ మ్యాచ్ ఆడుతున్నారని మండిపడ్డారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చుతున్నారని, కానీ పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి రేవంత్ రెడ్డి ఉప్పల్ స్టేడియంలో మెస్సీతో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు.

## 400 ఎకరాల కోసం అలైన్‌మెంట్ చేంజ్..

# హరీశ్‌రావుపై కవిత తీవ్ర ఆరోపణలు

పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల మాజీ మంత్రి హరీశ్ రావు పై కవిత చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోలో కవిత మాట్లాడుతూ.. రెడ్డిపల్లి, చిప్పలతుర్తి, తుంకి ఈ మూడు గ్రామాల మధ్య హరీశ్ రావుకు చెందిన 400 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందన్నారు. ఈ క్రమంలోనే రీజినల్ రింగ్ రోడ్డు తో భూముల వాల్యూ పెరిగేందుకు ఆ ఫామ్‌హౌస్ పక్కనుంచే పోయేలా అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. అక్కడ ఓ ఫైవ్ స్టార్ రిసార్టు కూడా నడుపుతున్నారనే విషయాన్ని బయటపెట్టారు. ప్రస్తుతం కవిత చేసిన ఆరోపణలు నెట్టింట్లో తెగ చక్కర్లు కొడుతున్నాయి.

కోలాహలంగా ఫలకనుమా ప్యాలెస్.. మెస్సీకి షేక్‌హ్యాండ్ ఇచ్చిన సీఎం రేవంత్

కాగా, మరోవైపు తెలంగాణ సర్కార్ హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుకు సుమారు 40 కి.మీ. దూరంతో రెండు భాగాలుగా ఆర్‌ఆర్‌ఆర్ రోడ్డును నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఉత్తర భాగం నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పాటుగా టెండర్లు కూడా పిలిచింది. ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంట్‌పై హెచ్‌ఎండీఏ ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది. వంద మీటర్ల వెడల్పుతో ఈ రోడ్డును నిర్మించనున్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకు అవతల ఎనిమిది జిల్లాల మీదుగా వెళ్తుంది. ఈ నోటిఫికేషన్‌లో డిజిటల్ మ్యాప్‌తో పాటు, ఆర్‌ఆర్‌ఆర్ వెళ్లే సర్వే నంబర్ల వివరాలను కూడా వెల్లడించారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ ప్రాజెక్టు కింద రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వికారాబాద్, నల్గొండ, సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్, యాదాద్రి-భువనగిరి జిల్లాల పరిధిలోని 33 మండలాలు, 163 రెవెన్యూ గ్రామ పంచాయతీలను కవర్ చేయనుంది. ఈ ప్రాజెక్టు వల్ల ఆయా ప్రాంతాల్లోని భూములకు విలువ పెరగడంతో పాటు, రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని అధికారులు భావిస్తున్నారు.

# విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నా ఉపాధ్యాయులను మరువద్దు

## విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నా ఉపాధ్యాయులను మరువరాదు : మంత్రి లోకేశ్



"తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 35 పాఠశాలల్లో విద్యాతో పాటు విలువలను అందిస్తుంది డాన్ బాస్కో స్కూల్. పిల్లలకు విద్య ఎంత ముఖ్యమో అంతకన్నా విలువలు ముఖ్యం. డాన్ బాస్కో పాఠశాల ఇలానే 1000 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకోవాలని కోరుకుంటున్నా. మనం ఎక్కువ సమయం టీచర్స్?తోనే గడుపుతాం. నేను ప్రస్తుతం ఈ స్థాయిలో ఉన్నాను అంటే నా ఉపాధ్యాయులే కారణం. అలాగే నేను కొన్నింటిలో వెనుకబడి ఉంటే మంత్రి నారాయణ నాకు వ్యక్తిగతంగా పాఠాలు చెప్పి ప్రయోజకుడ్ని చేశారు. అదేవిధంగా ప్రొఫెసర్ రాజిరెడ్డి నన్ను సొంత కుమారుడిగా చూసుకున్నారు." - నారా లోకేశ్, విద్యాశాఖ మంత్రి ఆ బోధనా పద్ధతి స్ఫూర్తిదాయకం : ప్రకాశం జిల్లా కొండపి మండలం జార్లపాలెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న మంచికంటి వెంకటేష్?ను మంత్రి లోకేశ్ అభినందించారు. ఆ మాస్టారు పిల్లల వికాసానికి బడినే కేంద్రంగా చేసుకొని అమలు చేస్తున్న బోధనా పద్ధతి స్ఫూర్తిదాయకమన్నారు. పాఠశాల విరామ సమయంలో విద్యార్థులతో పుస్తకాలు చదివించడం, తెలుగులో కథలు, కవితలు, వ్యాసాలు రాయించేలా తీర్చిదిద్దడం ప్రశంసనీయమని తెలిపారు. సెలవు రోజుల్లో విద్యార్థులను సమీప ప్రాంతాలలో విజ్ఞాన యాత్రలకు తీసుకెళ్తూ ప్రక ృతి, పర్యావరణం, చరిత్రపై అవగాహన కల్పించడం విద్యా వికాసానికి ఎంతో దోహదం చేస్తుందన్నారు. విద్యాలయాల్లో గ్రంథాలయాల ఆవశ్యకత వివరిస్తూ సెలవు రోజుల్లో మంచికంటి మాస్టారు చేపట్టిన ప్రచారం చాలా మంచి కార్యక్రమమని మంత్రి అభినందించారు. పాఠశాల విద్యార్థులకు కిట్లు : మరోవైపు పాఠశాలల్లో విద్యార్థులకు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులోభాగంగా ఒకటి నుంచి పదో తరగతి చదివే విద్యార్థులకు 2026-27 విద్యా సంవత్సరంలో కిట్లను పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. రూ. 830.04 కోట్ల నిధుల విడుదలకు ప్రభుత్వం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సర్వేపల్లి రాధా క ృష్?న్ విద్యార్థి మిత్ర పేరిట రాష్ట్ర ప్రభుత్వం కిట్లను పంపిణీ చేస్తోంది. నోట్ బుక్‌లు, బెల్ట్, షూలు, బ్యాగ్, డిక్షనరీలు, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లు, 3 జతల యూనిఫాం క్లాత్‌లను ఇవ్వనుంది. కిట్ల సేకరణ, పంపిణీ కోసం రూ. 157.20 కోట్లు నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వనుంది. టెండర్ల ప్రక్రియ ద్వారా కిట్ల సరఫరా, పంపిణీ దారులను నిర?యించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# తిరువనంతపురం కార్పొరేషన్‌లో విజయం- ఇది కేరళ రాజకీయాల్లో కీలక మలుపన్న మోదీ

మొదటి పేజి తరువాయి

### - ప్రధాని మోదీ, ఎక్స్? పోస్ట్?

### బ్యూటీ ఆఫ్ డెమోక్రసీ

కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో యూడీఎఫ్ విజయం సాధించడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్? ప్రశంసలు కురిపించారు. అదే సమయంలో తన తిరువనంతపురం నియోజకవర్గంలో బీజేపీ చారిత్రక విజయం సాధించినందుకు అభినందనలు తెలియజేశారు. అంతేకాదు 'ప్రజాస్వామ్యంలో ఉన్న సౌందర్యం' (బ్యూటీ ఆఫ్ డెమోక్రసీ) ఇదే అని అభివర?ంచారు. ఎక్స్? వేదికగా ఓ పోస్ట్? పెట్టిన శశిథరూర్?, 'కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో యూడీఎఫ్?నకు వచ్చిన తీర్పునైనా, లేదా తన నియోజకవర్గమైన తిరువనంతపురంలో బీజేపీకి వచ్చిన తీర్పునైనా, ప్రజల తీర్పును గౌరవించాల్సిందేనని' అన్నారు.

### వామపక్ష పార్టీలకు ఎదురుదెబ్బ

మరోవైపు చూస్తే, ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటమి వామపక్ష పార్టీలకు పెద్ద ఎదురుదెబ్బ అని చెప్పవచ్చు. అందుకంటే గత 45 ఏళ్ళ ్లగా తమ ఆధీనంలో ఉన్న తిరువనంతపురం కార్పొరేషన్?ను కోల్పోయింది.

### కాంగ్రెస్? హవా

వాస్తవానికి కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్? నేత ృత్వంలోని యూడీఎఫ్? మంచి పనితీరు కనబరుస్తోంది. ఈ నేపథ్యంలో కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్? శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు ఎల్?డీఎఫ్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించడాన్ని సూచిస్తున్నాయని అన్నారు. ఈ వారం ప్రారంభంలో కేరళ స్థానిక సంస్థల ఎన్నికలు రెండు దశల్లో జరిగాయి. అయితే ప్రస్తుతమున్న ట్రెండ్? ప్రకారం, ఎల్?డీఎఫ్? కంటే యూడీఎఫ్? ఎక్కువ గ్రామ పంచాయితీలు, బ్లాక్? పంచాయితీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్?లలో ఆధిక్యంలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ అధికార ఎల్?డీఎఫ్?పై విమర్శలు గుప్పించారు. అయ్యప్ప ఆలయంలోని బంగారు తాపడాలకు నష్టం కలగడానికి కారణమైన వారిని ప్రజలు తొలగించడం ప్రారంభించారని, ఈ ఎన్నికల ఫలితాలు దాన్ని సూచిస్తున్నాయని అన్నారు. సీపీఐ(ఎం), ఎఫ్?డీఎఫ్?ల కంచుకోటలో కూడా యూడీఎఫ్ విజయాలు సాధించిందని ఆయన అన్నారు. అయితే



అయ్యప్ప స్వామి బంగారం కేసులో బీజేపీ నీచమైన ఆట ఆడిందని ఆరోపించారు. సీపీఐ(ఎం) బీజేపీకి పరోక్షంగా మద్దతు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన విజయాలు కేవలం తాత్కాలికమైనవని, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు మాత్రమే కాంగ్రెస్?కు లభించాయని బీజేపీ నేత చంద్రశేఖర్? అన్నారు.

# బస్తర్ ఒలింపిక్స్'లో 761 మంది మాజీ మావోయిస్టులు

మొదటి పేజి తరువాయి

ఒకప్పుడు భద్రతా బలగాలు, పోలీసులపై దాడి కోసం శక్తియుక్తులను ఉపయోగించిన మాజీ మావోయిస్టులు, ఇప్పుడు తమ అథ్లెటిక్ నైపుణ్యాన్ని ప్రదర్శించి అందరితో భళా అనిపిస్తున్నారు.

నాడు అడవుల్లో నేడు 'బస్తర్ ఒలింపిక్స్'లో

మాజీ మావోయిస్టులు గతంలో అడవుల్లో ఉన్నప్పుడు శారీరక ఫిట్‌నెస్ కోసం చాలా రకాల క్రీడలు ఆడేవారు. రన్నింగ్, హైజంప్, లాంగ్ జంప్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఆర్చరీ వంటి క్రీడలను ప్రాక్టీస్ చేసేవారు. లాంగ్ జంప్, హై జంప్ ప్రాక్టీస్ కోసం చిన్నపాటి కాలువల పైనుంచి దూకేవాళ్లు. తుపాకులతో నిర్దిష్ట లక్ష్యాన్ని గురిపెట్టి షూట్ చేయడాన్ని అభ్యాసం చేసేవారు. వీటికి తోడు రోజూ ఉదయాన్నే వ్యాయామాలు చేసేవారు. ఈ ఫిట్‌నెస్ దన్నుతో భద్రతా బలగాలు, పోలీసు టీమ్‌లపై దాడులు చేసేవారు. ఇప్పుడు జనజీవన స్రవంతిలో కలిసిపోయిన మాజీ మావోయిస్టులు తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించేందుకు, ఫిట్‌నెస్‌ను చాటుకునేందుకు 'బస్తర్ ఒలింపిక్స్' క్రీడాపోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

### అడవుల్లో అలా ప్రాక్టీస్ చేసేవాళ్లం : మున్నా మాండవి, మాజీ మావోయిస్టు

"నా పేరు మున్నా మాండవి. పాఠశాల దశలో ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లా ఓర్చా బ్లాక్ పరిధిలోని ఒక ఆశ్రమంలో చదువుకునే వాడిని. ఆ సమయంలో మావోయిస్టు సంస్థ సభ్యులు చేతన థియేటర్ గ్రూప్ ద్వారా కళా ప్రదర్శనను నిర్వహించారు. నేను దాన్ని



చూసి ప్రభావితుడినై మావోయిస్టులలో చేరిపోయాను. నాకు మావోయిస్టు సంస్థలోని బాల్ సంగం విభాగంలో ఒక పదవిని ఇచ్చారు. అనంతరం మావోయిస్టు పార్టీ సభ్యుడిగా మారాను. నాకు సింగిల్ షాట్ రైఫిల్‌ను ఇచ్చారు. దానితో రోజూ షూటింగ్‌ను ప్రాక్టీస్ చేయించేవారు. అడవుల్లో ఉండగా విల్లు, బాణాలతో ఆర్చరీని కూడా ప్రాక్టీస్ చేసేవాళ్లం. ఫిట్‌నెస్ కోసం మాతో వాలీబాల్, రన్నింగ్, హైజంప్, లాంగ్ జంప్ వంటి క్రీడలను మావోయిస్టులు ఆడించేవారు. కొంతకాలం క్రితమే నేను మావోయిస్టు సంస్థ నుంచి బయటికి వచ్చేశాను. ఇప్పుడు బస్తర్ ఒలింపిక్స్‌లో ఆర్చరీ విభాగంలో తలపడుతున్నాను" అని మాజీ మావోయిస్టు మున్నా మాండవి తెలిపారు.

### వాలీబాల్, లాంగ్ జంప్, హై జంప్‌లో సత్తా చాటుతా : శ్యామ్ కశ్యప్, మాజీ మావోయిస్టు

"నా పేరు శ్యామ్ కశ్యప్. నేను 2018 సంవత్సరంలో మావోయిస్టు ఉద్యమంలో చేరాను. నాకు తుపాకులను ఇచ్చారు. వాటితో షూట్ చేయడాన్ని మావోయిస్టులు నేర్పించారు. ఫిట్‌నెస్ కోసం అడవుల్లోనే మాతో రన్నింగ్ చేయించేవారు. లాంగ్ జంప్, హై జంప్ ప్రాక్టీస్ చేయించేవారు. వాలీబాల్ ఆడించేవారు. కొంత కాలం క్రితమే నేను జనజీవన స్రవంతిలో కలిసిపోయాను. ఆనాడు భద్రతా బలగాలతో పోరాటం కోసం నా ఫిట్‌నెస్‌ను ఉపయోగించాను. నేడు నా ట్యాలెంట్‌ను చాటుకునేందుకు 'బస్తర్ ఒలింపిక్స్' క్రీడాపోటీల్లో పాల్గొంటున్నాను. వాలీబాల్, లాంగ్ జంప్, హై జంప్ విభాగాల్లో నా సత్తాను చాటుతాను" అని మాజీ మావోయిస్టు శ్యామ్ కశ్యప్ తెలిపారు.

### కాలువల పైనుంచి హై జంప్ చేసేవాళ్లం : సుబరు పొదియాం, మాజీ మావోయిస్టు

"నా పేరు సుబరు పొదియాం. నేను 2009లో మావోయిస్టు సంస్థలో చేరాను. డీసీవీఎం పదవిని మావోయిస్టు సంస్థ ఆనాడు నాకు ఇచ్చింది. నా దగ్గర ఎస్ఎల్ఆర్ రైఫిల్ ఉండేది. దానితో రోజూ షూటింగ్‌ను ప్రాక్టీస్ చేయించేవారు. ప్రతిదినం మాతో అడవుల్లో రన్నింగ్ చేయించేవారు. హైజంప్, లాంగ్ జంప్ కోసం కాలువలను దాటించే వాళ్లు. ఎక్కువగా కబడ్డీ, ఖోఖో ఆడించేవారు. అప్పట్లో మావోయిస్టుల తరఫున భద్రతా బలగాలతో తలపడ్డాను. చివరకు తప్పును గ్రహించి 2025 అక్టోబరు మావోయిస్టు సంస్థ నుంచి బయటికి వచ్చేశాను. ఇప్పుడు నా క్రీడా నైపుణ్యాలను చూపించేందుకు 'బస్తర్ ఒలింపిక్స్' క్రీడాపోటీలకు వచ్చాను" అని మాజీ మావోయిస్టు సుబరు పొదియాం పేర్కొన్నారు.

# బీఆర్‌ఎస్‌లో పెరుగుతున్న అంతర్గత అగ్ని...

మొదటి పేజి తరువాయి



పదవులు అనుభవించారని కవిత వ్యాఖ్యానించడం హైదరాబాద్ ఎమ్మెల్యేలకు అవమానంగా మారింది. ఇదే అంశాన్ని కేంద్రంగా చేసుకుని మాధవరం తీవ్ర ఆగ్రహంతో స్పందించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధనకు హైదరాబాద్ ఎమ్మెల్యేలు చేసిన క ృషిని కించపరచడం సహించబోమని స్పష్టం చేశారు.కవిత రాజకీయ విమర్శలు క్రమంగా వ్యక్తిగత ఆరోపణలుగా మారడంతో మాటల యుద్ధం హద్దులు దాటుతోంది. హరీశ్‌రావుపై నిందలు వేసి పార్టీ నుంచి వెళ్లిపోయి, ఇప్పుడు రేవంత్ రెడ్డితో కలిసి కేటీఆర్‌ను టార్గెట్ చేస్తున్నారన్న ఆరోపణలు బీఆర్‌ఎస్ నేతల నుంచి వినిపిస్తున్నాయి. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదని, పార్టీని బలహీనపరచే వ్యూహమని వారు భావిస్తున్నారు. తెలంగాణను దోచుకునే రాజకీయ అజెండాతోనే కవిత ముందుకు వెళ్తున్నారన్న ఆరోపణలు కూడా ఇదే క్రమంలో వచ్చాయి.మాధవరం వ్యాఖ్యల్లో వ్యక్తిగత ఆరోపణలు, గత ఘటనల ప్రస్తావన ఉండటం రాజకీయ సంస్క ృతి మీద కూడా ప్రశ్నలు లేపుతోంది. బంగారు, బట్టల షాపుల దోపిడీ ఆరోపణలు, భర్తకు సంబంధించిన కబ్జాల చిట్టా వంటి వ్యాఖ్యలు రాజకీయ విమర్శల్ని వ్యక్తిగత స్థాయికి తీసుకెళ్లాయి. అయినప్పటికీ బీఆర్‌ఎస్ శిబిరం ఈ దాడిని తప్పనిసరి రాజకీయ రక్షణగా చూస్తోంది. పార్టీపై, ఎమ్మెల్యేలపై బహిరంగంగా విమర్శలు చేస్తే అదే స్థాయిలో సమాధానం ఇస్తామని నేతలు స్పష్టం చేస్తున్నారు.కవిత చుట్టూ నడుస్తున్న రాజకీయాలు బీఆర్‌ఎస్‌లో అంతర్గత అసంత ృప్తిని బయటకు తీసుకొస్తున్నాయనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఒకవైపు పార్టీ క్రమశిక్షణ, కేసీఆర్ నాయకత్వం అనే అంశాలు%ా% మరోవైపు వ్యక్తిగత అసంత ృప్తులు, రాజకీయ భవిష్యత్ ఆలోచనలు ఢీకొంటున్నాయి. ఈ ఘర్షణ బహిరంగ యుద్ధంగా మారడంతో బీఆర్‌ఎస్‌కు నష్టం జరుగుతుందన్న ఆందోళన కూడా కొందరు నేతల్లో కనిపిస్తోంది. మొత్తానికి కవిత వర్సెస్ బీఆర్‌ఎస్ రాజకీయ సమరం ఇక వ్యక్తిగత విమర్శల్ని దాటి, పార్టీ భవిష్యత్, నాయకత్వ విశ్వసనీయత, ఉద్యమ వారసత్వం వంటి కీలక అంశాల చుట్టూ తిరుగుతోంది. ఈ మాటల యుద్ధం ఎటు దారి తీస్తుందో, బీఆర్‌ఎస్ అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనన్నది తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర అంశంగా మారింది

# విత్తన బిల్లుపై లోతుగా చర్చించాల్సిందే!

ముసాయిదా విత్తనాల బిల్లు-2025ను పార్లమెంటుకు సమర్పించేందుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తోంది. దీంతో దేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, కొత్తగా వస్తున్న మార్పులు, వాటి ప్రభావాలపై చర్చ ఊపందుకుంది. 1966నాటి విత్తన చట్ట నిబంధనలనూ, 1983నాటి విత్తన నియంత్రణ ఆదేశాలనూ కలిపి ఈ బిల్లుకు రూపకల్పన చేశారు. మార్కెట్లో నకిలీ విత్తనాలను కట్టడిచేసి, అన్నదాతలందరికీ నాణ్యమైన విత్తనాలను అందించాలన్నదే ఈ బిల్లు ప్రధానోద్దేశమని తెలుస్తోంది. నేడు దేశీయ విత్తన వ్యాపారంలో ప్రైవేటు సంస్థల పాత్ర బాగా పెరిగిపోయింది. బయోటెక్నాలజీ పరిశోధనలు, విదేశీ విత్తనాల దిగుమతులు, ఆన్‌లైన్‌లో విక్రయాల మధ్య పాత చట్టాన్ని అమలు చేయడం కష్టతరంగా మారింది. 1970 దశకం తరవాత వ్యవసాయ, వాణిజ్య, సాంకేతిక రంగాల్లో అనేక మార్పులు వచ్చినా, ఈ నిబంధనలు పెద్దగా మారలేదు. ఇటువంటి తరుణంలో తీసుకొస్తున్న కొత్త విత్తన బిల్లు 2025- దేశీయంగా విత్తన సరఫరా ప్రక్రియలను నవీకరించడంతో పాటు పారదర్శకత, నాణ్యత, బాధ్యతలను కచ్చితంగా నిర్దేశించే అవకాశముంది. ముఖ్యంగా విత్తన తయారీదారులు, విక్రేతలతో పాటు నర్సరీలు, పరీక్షలు చేపట్టే ప్రయోగశాలలు వంటి సంస్థలను అధికారికంగా రిజిస్టర్ చేయాలని ఈ బిల్లు నిర్దేశిస్తోంది. విత్తన సంచులపై బ్యాచ్ నంబర్లు, ఎక్కడ తయారైంది, లాట్ వివరాలు, క్యూఆర్ కోడ్ వంటి ట్రేసబిలిటీ ఫీచర్లన్నీ తప్పనిసరిగా ఉంచాలన్న నిబంధనలను ఇందులో పొందుపరిచారు. విత్తనాల నాణ్యత పరీక్షల విషయంలో ఎలాంటి నిబంధనలను అనుసరించాలి? నమూనాల పరిమాణం ఎంత ఉండాలి? ప్రైవేట్ టెస్టింగ్ ల్యాబ్‌లకు గుర్తింపు ఎలా ఇవ్వాలి?... వంటి ప్రమాణాలన్నీ కొత్తబిల్లులో ఉన్నాయి. విత్తనాల నాణ్యతపై రైతుల్లో విశ్వాసాన్ని పెంచడంతో పాటు, నకిలీ విత్తనాల కారణంగా వాటిల్లుతున్న నష్టాలను గణనీయంగా తగ్గించాలన్నది వీటి ఉద్దేశం.

వైవిధ్యాన్ని కాపాడేలా...

విదేశీ విత్తనాల ఎగుమతి, దిగుమతుల విషయంలో కాస్త సడలింపు ఇచ్చినప్పటికీ- క్వారంటైన్, వ్యాధికారక సూక్ష్మజీవుల పరిశీలన వంటి భద్రతాంశాలను బలోపేతం చేసుకోవడం ద్వారా జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలని కేంద్రం యోచిస్తోంది. నాణ్యతలేని విత్తనాల వల్ల రైతుకు వాటిల్లే నష్టాన్ని మదింపు చేయడంతో పాటు, దానికి సరఫరాదారుడు ఎలా బాధ్యత వహిస్తాడనే విషయాన్నీ బిల్లు వివరిస్తోంది. కేసులూ, ఫిర్యాదుల పరిష్కార మార్గాలుబీ నష్టపరిహార చెల్లింపులన్నీ చట్టపరంగా ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది. కానీ, తాజా బిల్లుపై రైతులూ చిన్న విత్తన విక్రేతలూ కొందరు నిపుణులూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశీయంగా రైతులు తరతరాలుగా తమ విత్తనాలను తామే సమకూర్చుకుని, వాటిని పొరుగువారితో పంచుకుంటున్నారు. విత్తన మార్కెట్లో ఇలాంటి వారు పెద్దసంఖ్యలో లేకపోవచ్చు. కానీ ఎంతో విలువైన, ప్రత్యేకమైన వంగడాలను వారు సహజసిద్ధంగా వినియోగిస్తూ సంరక్షిస్తూ వస్తున్నారన్న విషయాన్ని మరవకూడదు. కొత్త బిల్లు వల్ల విత్తనాలకు సంబంధించిన ప్రతి వ్యవహారం రిజిస్ట్రేషన్, లైసెన్సింగ్, లేబులింగ్, ట్రేసబిలిటీ రూపంలో సంక్లిష్టంగా మారితే- సంప్రదాయంగా వస్తున్న విత్తన సంరక్షణ

# సంపాదకీయం

## మోదీ సలహా విపక్షాలు పాటిస్తాయా

'ఇక్కడ శీతాకాలానిదే విజయం. అధికార సోపానాల మంచు సామ్రాజ్యాలకోసం పోటీపడాలంటే ఇక్కడ రక్తం చల్లపడాలి..' అని ఒక కవి రాసినట్లు బిహార్ ఎన్నికల తర్వాత ప్రారంభమైన పార్లమెంటు సమావేశాలు చాలా స్తబ్ధంగా జరుగుతున్నాయి. ఇదే సమయంలో దేశ రాజధానిని, పొరుగు ప్రదేశాలను గజగజ వణికిస్తున్న చలి గాడ్పులు తీవ్రమవుతున్నాయి. మరోవైపు చలితో పోటీపడుతున్న వాయు కాలుష్యం మరింత దట్టమై ఊపిరితిత్తుల్లోకి దూసుకుపోయి శ్వాసించడాన్ని దుర్భరంగా మారుస్తోంది. కళ్ల ముందు పొగమంచు కమ్ముకుని ఉదయాలూ, సాయంత్రాలూ కారుమబ్బుల మధ్య ప్రయాణిస్తున్నట్టు అనిపించే వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఊపిరి పీల్చడానికి కష్టపడుతూనే కళ్లు మండుతున్నా ఢిల్లీ వాసులు తమ ప్రయాణాలు సాగిస్తున్నారు. 'కాలుష్య నివారణకు మీరేం చేస్తున్నారో చెప్పండి..' అని సుప్రీంకోర్టు కేంద్రంపై మరోసారి మండిపడింది! చాలా మంది మనుషుల మాదిరే సుప్రీంకోర్టుకూ జ్ఞాపకశక్తి తక్కువేనేమో? గత ఏడాది సరిగ్గా ఇవే రోజుల్లో వాయు కాలుష్యం నివారణ విషయమై కేంద్రాన్ని సుప్రీంకోర్టు గట్టిగా నిలదీసింది. న్యాయమూర్తులు మారుతున్నారు కాని ప్రజలకు న్యాయం మాత్రం గగన కుసుమంగా మారింది సుమా! ఈ ఏడాది పార్లమెంట్ శీతాకాల సమావేశాలూ ప్రభుత్వ, ప్రతిపక్షాల తీరుతెన్నుల్లో మార్పేమీ లేదన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. గత ఏడాది శీతాకాల సమావేశాల్లో ఉభయ సభల్లో ప్రశ్నోత్తరాల సమయం దాదాపు పూర్తిగా స్తంభించిపోయింది. మణిపూర్‌లో అల్లర్లు తదితర అంశాలపై చర్చకు అనుమతించలేదంటూ అప్పటి రాజ్యసభ చైర్మన్ దన్‌ఖడ్‌ను తొలగించేందుకు ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని సైతం ప్రవేశపెట్టాయి. ప్రతిపక్షాల అవిశ్వాస తీర్మానాన్ని అధికార పక్షం తిరస్కరించింది. అయితే ఆ తర్వాతి రోజుల్లో అదే చైర్మన్‌పై ప్రభుత్వమే విశ్వాసాన్ని కోల్పోయి ఆయనను ఇంటికి పంపిస్తుందని కానీ, ఈ ఏడాది శీతాకాల సమావేశాలు కొత్త చైర్మన్ ఆధ్వర్యంలో జరుగుతాయని కాని నాడు ఎవరూ ఊహించలేదు. గత ఏడాది హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం తర్వాత సమధికోత్సాహంతో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రతిపక్షాలను పూచికపుల్లల్లా పరిగణించింది. ఈ ఏడాది కూడా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కనీవినీ ఎరుగని విజయం తర్వాత జరుగుతున్న ఈ శీతాకాల సమావేశాల్లో పాలకపక్షం సహజంగానే విజయోత్సాహంతో ఉన్నది. మరి మరింత బలహీనపడిన ప్రతిపక్షాలను బీజేపీ లెక్కచేస్తుందని మాత్రం ఎవరనుకుంటారు? ఎన్నికల్లో విజయాలు, చట్టసభల్లో సంఖ్యాబలం మాత్రమే ఒక పార్టీ జయాపజయాలకు కొలమానం కదా. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శీతాకాల సమావేశాల తొలిరోజే విపక్షాలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. 'బిహార్ ఎన్నికలకు ముందు దేశంలో తమకు అనుకూల వాతావరణాన్ని సృష్టించుకునేందుకు ప్రతిపక్షాలు వర్షాకాల సమావేశాలను ఉపయోగించుకోవాలని అనుకున్నాయని, ఇప్పుడు ఓటమి తర్వాత తమ నిరాశా నిస్పృహలను వ్యక్తం చేసేందుకు శీతాకాల సమావేశాలను ఉపయోగించుకోవాలని అనుకుంటున్నాయని' ఆయన వ్యంగ్యంగా విమర్శించారు. ప్రతిపక్షాలు తమ వ్యూహాన్ని, వైఖరిని మార్చుకోవాలని, కావాలంటే తాను అవి తమ పనితీరు మెరుగుపరుచుకునేందుకు వాటికి సలహాలు ఇస్తానని కూడా ఆయన అన్నారు. డ్రామాలు, నినాదాలకు పార్లమెంటు వెలుపల అనేక వేదికలు ఉన్నాయని, పార్లమెంట్ను ఎట్టి పరిస్థితులలోను వాటికి వేదికగా చేసుకోకూడదని ఆయన హితవు చెప్పారు. నిజానికి ఆపరేషన్ సిందూర్ విషయంలో ఇంటా బయటా అనేక ఒత్తిళ్లను ఎదుర్కొన్న మోదీ సర్కార్‌ను గత వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్షాలు నిర్దాక్షిణ్యంగా నిలదీశాయి. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై కూడా అవి గందరగోళం సృష్టించాయి. ప్రతిరోజూ పార్లమెంట్ ఆవరణలోనూ, ఉభయ సభల్లోనూ ప్లకార్డుల ప్రదర్శన, నినాదాలు చేయడం ద్వారా మోదీ సర్కార్‌ను ఆత్మరక్షణలో పడవేసినట్లు ప్రతిపక్షాలు భావించాయి. కేవలం ఆపరేషన్ సిందూర్‌పై మాత్రమే రెండున్నర రోజులు చర్చించిన ఆ సమావేశాలు అంతకు మించి ఒక్క రోజు కూడా సాగకపోయినప్పటికీ ప్రభుత్వం ఉభయ సభల్లోనూ 15 ముఖ్యమైన బిల్లులను గందరగోళం మధ్యే ఆమోదించుకోగలిగింది. వర్షాకాల సమావేశాల తర్వాత జరిగిన బిహార్ ఎన్నికల్లో ప్రతిపక్షాలు విజయం సాధించలేకపోవడం ఆశ్చర్యకరమైన విషయమే. ఆపరేషన్ సిందూర్‌ను ఆకస్మికంగా నిలిపివేయడంపై విపక్షాల విమర్శలను బిహార్ ప్రజలు పట్టించుకోలేదా? పెద్ద ఎత్తున ఓటర్లను తొలగించేందుకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను చేపట్టారని తీవ్ర రభస చేసిన విపక్షాలను ఓటర్లు ఎందుకు విస్మరించారు? పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలు ప్రజలపై ప్రభావం చూపించడం లేదా? పార్లమెంట్ లోపలే కాదు, బయట కూడా 'సర్'పై విపక్షాలు నిరసన యాత్రలు, సభలు నిర్వహించాయి. అయినా ఎన్నికల ఫలితాలు మాత్రం వారు ఊహించని విధంగా వచ్చాయి.

## కాస్త 'పట్టు'పడితే లాభాలే!



మన దేశంలో పట్టు వస్త్రాలకు ఆదరణ అధికం. కానీ దేశీయ అవసరాలకు తగినంత పట్టుదారం స్థానికంగా ఉత్పత్తి కావడం లేదు. చైనా, వియత్నాం వంటి దేశాలపై ఆధారపడక తప్పడం లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర సిల్కు బోర్డు పట్టు పురుగుల పెంపకాన్ని చేపట్టే రైతులను అనేక రాయితీలతో ప్రోత్సహిస్తోంది. కానీ, ఈ అవకాశాన్ని కొంతమందే సద్వినియోగం చేసుకుంటున్నారు. సన్నకారు రైతులూ దీన్ని అందిపుచ్చుకోవాలి. పట్టు పురుగుల పెంపకంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు ముందంజలో ఉన్నాయి. మిగతా రాష్ట్రాలు కొంతవరకు మల్బరీ సాగు చేస్తున్నా, ఆశించిన స్థాయిలో ఉత్పత్తి సాధించడం లేదు. దేశంలో 52,360 గ్రామాలకు చెందిన 97.6లక్షల కుటుంబాలు పట్టు పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్నట్లు కేంద్ర గణాంకాలు చెబుతున్నాయి. వాటి సంఖ్యను మరింత పెంచాలనే లక్ష్యంతో కేంద్ర సిల్క్ బోర్డు పలు రాయితీలు అమలు చేస్తోంది. రెండు ఎకరాల్లోపు వ్యవసాయ భూమి ఉన్న రైతులకు ఒక్కో యూనిట్ ఏర్పాటుకు రూ.7.50 లక్షలు ఖర్చవుతుందని కేంద్రం లెక్కేసింది. మల్బరీ తోట పెంపకం, నీటి పారుదల, పట్టుపురుగులు పెంచేందుకు షెడ్డు నిర్మాణం, పరికరాల కొనుగోలు, నిర్వహణ మొదలైన వాటికి ఆ నిధులను వెచ్చించాల్సి ఉంటుంది. ఇందులో కేంద్రం తన వాటాగా 50 శాతం రాయితీ ఇస్తుండగా, ఆయా రాష్ట్రాలు నిధుల లభ్యతను బట్టి 25 శాతందాకా సబ్సిడీ అందిస్తున్నాయి. మిగతా పెట్టుబడి సొమ్మును రైతులే సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు మరింత రాయితీ లభిస్తోంది.

### సాయం చాలక... ముందుకు సాగక...

ఒక ఎకరం ఉన్న రైతు కూడా పట్టు పురుగుల పెంపకాన్ని చేపట్టవచ్చు. అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో ఒక్కో పంట 32 నుంచి 45 రోజుల్లో పూర్తవుతుంది. ఎకరం భూమిలో మల్బరీ పెంపకంతో అయిదుగురికి ఉపాధి లభిస్తుందని, జాగ్రత్తగా చేసుకుంటే ఏటా సుమారు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల ఆదాయం పొందవచ్చని పట్టుపరిశ్రమ అధికారులు చెబుతున్నారు. మార్కెట్లో కిలో పట్టు గూళ్లకు ప్రస్తుతం రూ.450 నుంచి రూ.600 వరకు ధర పలుకుతోందని, ఏటా 8 నుంచి 10 పంటలు పండించవచ్చని సూచిస్తున్నారు. ఎంతలేదన్నా 40-60 కిలోల దిగుబడి వస్తుంది. వంద పట్టు గూళ్ల నుంచి 80-100 కిలోల దిగుబడి సాధిస్తున్న వారు కూడా ఉన్నారు. ఇన్ని లాభాలున్నా రైతులు ముందుకు రాకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీలు సరిపోవడం లేదని, షెడ్డు నిర్మాణం, నిర్వహణ ఖర్చులు పెరిగిపోయాయని రైతులు చెబుతున్నారు. ప్రారంభ పెట్టుబడి ఎక్కువగా ఉండటంతో పట్టుపురుగుల పెంపకంపై మక్కువ ఉన్నా ధైర్యం చేయలేక పోతున్నారు. రాయితీ మొత్తాన్ని పెంచి, పట్టుగూళ్లకు మద్దతు ధర పెంచాలని రైతులు కోరుతున్నారు. ఏ పంటలో అయినా రైతులు ఉత్తమ ఫలితాలు సాధించాలంటే అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నిపుణుల సలహాలు, సూచనలు అవసరం. కానీ ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పట్టు పరిశ్రమ శాఖలో ఉద్యోగుల ఖాళీలు అధికంగా ఉన్నాయి. ఏపీలో పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నా, తెలంగాణలో సమస్య తీవ్రంగా ఉంది. గడిచిన మూడు దశాబ్దాలుగా ఆ శాఖలో ఉద్యోగుల నియామకం లేకపోవడంతో కొన్నిచోట్ల రెండు జిల్లాలకు ఒక అధికారి మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. దీంతో చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగకరమైన పథకాలు ఉన్నా, వాటిని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లేవారు కరవయ్యారు.

### చిన్న, సన్నకారు రైతులకు మేలు

సంప్రదాయ పంటలతో సాగు గిట్టుబాటు కావడం లేదని ఆందోళన చెందుతున్న సన్న, చిన్నకారు రైతులకు పట్టుపురుగుల పెంపకం వరంలాంటిదే. తక్కువ సాగుభూమి ఉండి, నీటి వనరుల కొరత ఉన్నవారు పట్టు పురుగుల పెంపకం చేపడితే స్వల్ప సమయంలోనే మంచి ఆదాయం దక్కుతుంది. కుటుంబ సభ్యులందరికీ ఉపాధి లభిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్షేత్ర స్థాయిలో నెలకొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుంటే ఇంకా మెరుగైన ఫలితాలు వస్తాయి. పట్టు గూళ్లను అమ్ముకునేందుకు అవసరమైన సేకరణ కేంద్రాలను పెంచాలి. క్షేత్ర స్థాయిలో రైతాంగంలో నెలకొన్న అపోహలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలి. రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను తీసుకుంటే సాగు పెరిగే అవకాశం ఉంది.

రాజు గాగిల్లాపురం

బాధ్యతాయుత ఏఐ కోసం...

ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం మార్మోగుతున్న మాట కృత్రిమ మేధ (ఏఐ). విధుల్లో సమర్థతను, ఉత్పాదకతను ఏఐ పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు కృత్రిమ మేధ సాయంతో వ్యక్తులూ సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీసే పెడపోకడలూ యథేచ్ఛగా సాగుతున్నాయి. అందువల్ల ఏఐను బాధ్యతాయుతంగా వినియోగించుకోవడం ఎలాగన్న దానిపై ప్రధానంగా చర్చలు సాగుతున్నాయి. వీటన్నింటి నేపథ్యంలో పలు దేశాలు ప్రత్యేక చట్టాలు చేస్తున్నాయి.

## మనోబలమంటే ఇదీ!



కెనడాలోని ఆంటారియోలో థండర్ బే దగ్గర ఓ యువకుడి విగ్రహం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుంటుంది. అది రన్నింగ్ పోజులో ఉన్న దివ్యాంగుడి ప్రతిమ. ఆ విగ్రహం కుడికాలి తొడ భాగం వరకు స్ప్రింగ్‌తో కూడిన ఆర్టిఫిషియల్ సపోర్ట్ కనిపిస్తుంది. అది టెర్రీ ఫాక్స్ ప్రతిరూపం. 23 ఏళ్లకే ఈ లోకాన్ని వీడిన యూత్ ఐకాన్ అతడు. అథ్లెటిక్స్ కుటుంబంలో పుట్టిన టెర్రీ మారథాన్ విజేత. బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు కూడా. పందొమ్మిదో ఏట ఆస్టియోసర్కోమా అనే క్యాన్సర్ సోకి కుడి కాలు కోల్పోయాడు. అయినాసరే బాస్కెట్‌బాల్ ప్రాక్టీసు మానలేదు. వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ పోటీల్లో మూడుసార్లు ఛాంపియన్‌గా నిలిచాడు. అక్కడితో చాలు అనుకోకుండా తనలాంటి విధివంచితులకు సాయపడాలనుకున్నాడు. కృత్రిమ కాలును అమర్చుకున్న టెర్రీ 1980, ఏప్రిల్ 22న 'మారథాన్ ఆఫ్ హోప్' పేరిట దేశవ్యాప్త పరుగుకు సంకల్పించాడు. క్యాన్సర్ నివారణకు అవసరమైన నిధుల సేకరణకని ఆ పర్యటన చేపట్టాడు. ప్రతి ఒక్కరూ ఒక డాలర్ విరాళంగా ఇవ్వాలని పిలుపిచ్చాడు. మారథాన్ లక్ష్యం ఎనిమిది వేల కిలోమీటర్లు. ఒక్కరోజైనా విరామం తీసుకోకుండా 143 రోజుల్లో 5,373 కిలోమీటర్లు పరుగెత్తాడు టెర్రీ. పరుగుకు ముందే కెనెడియన్ క్యాన్సర్ సొసైటీకి ఇలా లేఖ రాశాడు- "నా అవరోధాలను అధిగమించి తీరతాను. పరుగు తీస్తాను. దేశంలో క్యాన్సర్ నివారణకు అవసరమైన నిధులను సేకరించడానికి నా తుదిశ్వాస వరకూ ప్రయత్నిస్తాను. నాలా క్యాన్సర్‌తో బాధపడుతూ బతుకుమీద ఆశలు కోల్పోయినవారి చూపులు నన్నెంతో మనోవేదనకు గురిచేశాయి. ఏదో ఒకనాటికి అద్భుతం జరుగుతుంది. నేను కన్నుమూసినా, నా సంకల్పం మాత్రం నెరవేరి తీరుతుంది" అని ధీమా వ్యక్తం చేశాడా ధీరుడు. 'మారథాన్ ఆఫ్ హోప్'కి ప్రతి పట్టణంలోనూ అనూహ్య ఆదరణ లభించింది. వేలాదిగా జనం బారులుతీరి వెల్‌కమ్ చెప్పేవారు టెర్రీకి. ఆయన పేరున్న టీ షర్టులు, టోపీలు క్రేజీగా అమ్ముడుపోయేవి. అలుపెరుగని పరుగులో ఆ యువకిశోరం ఓ రోజు ముందుకు సాగలేక కుప్పకూలిపోయాడు. ఈసారి ఊపిరితిత్తులకు క్యాన్సర్ సోకిందని డాక్టర్లు చెప్పారు. తుది వరకు మృత్యువుతో పోరాడిన టెర్రీ, 1981 జూన్ 8న తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. కానీ, తాను కోరుకున్నట్లుగా చివరి రోజుల్లో 24.2 మిలియన్ డాలర్లతో 'టెర్రీ ఫాక్స్ క్యాన్సర్ ఫౌండేషన్' స్థాపించాడు. దీనికి ఆయన తల్లి బెట్టీ ఫాక్స్ తొలి అధ్యక్షురాలు. టెర్రీ జీవితం ఆధారంగా ఒకటి కాదు, నాలుగు సినిమాలు వచ్చాయి. 1980, 1981లో కెనడా 'న్యూస్‌మేకర్ ఆఫ్ ది ఇయర్' అవార్డులు అతణ్నే వరించాయి. అక్కడి ప్రభుత్వం 2005లో టెర్రీ చిత్రంతో డాలర్ నాణేన్ని విడుదల చేసింది. 2008లో నేషనల్ హిస్టారిక్ పర్సన్‌గానూ ఆయన్ను ప్రకటించింది. టెర్రీ స్ఫూర్తితో నేటికీ క్యాన్సర్ పరిశోధనలు జరుగుతున్నాయి. ఏటా అరవై దేశాల్లో 'టెర్రీ ఫాక్స్ మారథాన్' నిర్వహిస్తున్నారు. కుంగుబాటులో కూరుకుపోయిన ప్రతి ఒక్కరికీ టెర్రీ ఒక నిలువెత్తు స్ఫూర్తి శిఖరం. అన్నట్టు నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం!

## మస్క్ ఊహాస్వర్గం!



కమ్యూనిజం చివరి దశలో రాజ్యం అంతరించిపోతుందని కారల్ మార్క్స్ చెప్పారు. అంతేకాకుండా డబ్బు కూడా చెలామణిలో లేకుండాపోతుందని ఆయన భవిష్యవాణి వినిపించారు. వర్గభేదాలు, ప్రైవేటు ఆస్తి వంటివి లేకపోవడమే ఈ పరిస్థితికి దారితీస్తుందనేది మార్క్స్ సూత్రీకరణ. 20వ శతాబ్దిలో దేశదేశాల్లో విస్తృతంగా ఇలాంటి అంశాల మీద చర్చ జరిగేది. కానీ, 1991లో సోవియట్ యూనియన్ పతనానంతరం అసలు కమ్యూనిజమే పెద్దగా చెలామణిలో లేకుండా పోయిందనేది వేరే సంగతి. అయితే కమ్యూనిస్టు సిద్ధాంత బద్ధవిరోధి, పక్కా వ్యాపారవేత్త అయిన ఎలాన్ మస్క్ ఇలాంటి జోస్యాలే చెప్తుండటం ఇప్పుడు చర్చనీయాంశమవుతున్నది. ఈ తరహా కాలజ్ఞానాన్ని ఎవరో సామాన్యులు చెప్తే కొట్టిపారేసేవారేమో. కానీ, అది టెక్ దిగ్గజ కంపెనీ టెస్లా సీఈవో, ప్రపంచ అగ్ర కుబేరుడు మస్క్ కావడంతో 'ఔనా, నిజమేనా?!' అని సంభ్రమాశ్చర్యాలు వ్యక్తమవుతున్నాయి. ఇంతకూ ఆయన ఏమన్నారు? భవిష్యత్తులో యంత్రాలు తమంతట తామే అన్ని పనులూ చేసిపెడతాయని, తద్వారా మనుషులకు కూర్చుని తినడం తప్ప వేరే పనేమీ ఉండదని మస్క్ ఊహ. ఉద్యోగాలు చేయడమనేది ఉండదు. పనిచేయడమనేది ఓ ఐచ్ఛిక అంశంగా, ఇంకా చెప్పాలంటే ఓ హాబీగా మారిపోతుందని కూడా ఆయన సెలవిచ్చారు. దండిగా వస్తుసంపద, ఆహారపదార్థాలు అందుబాటులో ఉండటం మూలాన చాలావాటికి డబ్బిచ్చి కొనుగోలు చేయాల్సిన అవసరం ఏర్పడదు. ఆ కారణంగా డబ్బు అనేది అవసరం లేని ఆరో వేలు అవుతుందని మస్క్ ఉవాచ. ఇక పనేమీ లేకపోవడంతో మనుషులకు కావాల్సినంత స్వేచ్ఛ లభిస్తుందని, తమకు ఇష్టమైన వ్యాపకాన్ని ఎంచుకోవచ్చని ఆయన వాదన. గత నవంబర్ 30న జెరోదా కంపెనీ సహవ్యవస్థాపకుడైన నిఖిల్ కామత్‌కు ఇచ్చిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో మస్క్ ఈ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కృత్రిమ సాంకేతికత (ఏఐ)లో, రోబోటిక్స్‌లో కొత్త పుంతలు తొక్కుతున్న ఎలాన్ మస్క్ ఆవిష్కరించిన ఈ ఊహాస్వర్గం లేదా ఉటోపియా నెట్టింట వైరల్ అయ్యింది. ఇందుకుగానూ ఆయన పేరును 'కారల్ మస్క్'గా మీడియా చమత్కరించడం విశేషం. ఇదంతా ఎక్కడో సుదూర భవిష్యత్తులో కాకుండా పది నుంచి ఇరవై ఏండ్లలోపే సాకారమవుతుందట. ఒక రకంగా మార్క్స్ చెప్పిందీ, మస్క్ చెప్పిందీ ఒక్కటే. కాకపోతే అందుకు కారణభూతమయ్యే పరిస్థితులే వేర్వేరుగా ఉన్నాయి. డ్రైవర్లు లేని వాహనాలు తయారుచేస్తున్న మస్క్ భవిష్యత్తులో రాబోయే మార్పుల గురించి జోస్యం చెప్పడం ఇదే మొదటిసారి కాదు. సెల్‌ఫోన్లు కూడా ఇప్పుడున్న రూపంలో ఉండవని ఆయన మరో సందర్భంలో చెప్పారు. అయితే తాజా జోస్యాల ఆచరణీయతపై ఆర్థికవేత్తలు, సామాజిక పరిశీలకులు పెద్దగా సానుకూలత వ్యక్తం చేయకపోవడం గమనార్హం. మస్క్ చెప్పినట్టు మానవ జీవితాన్ని యంత్రాలు సుఖమయం చేసే రోజులు రావాలంటే ఆ స్థాయిలో సాంకేతికత అభివృద్ధి చెందడం, అన్ని దేశాలకు విస్తరించడం తప్పనిసరి. ఒకవేళ ఏఐ, రోబోటిక్స్, ఆటోమేషన్ ప్రపంచాన్ని ముంచెత్తినా ఉద్యోగాలు లేని వ్యవస్థ రావడం కన్నా పనితీరు మారడమనేది జరిగేందుకు ఆస్కారం ఉంటుందని భావించవచ్చు.

## దివ్యాంగులకూ మొండిచేయి!

దివ్యాంగులకు అందరికంటే ఎక్కువ పింఛన్‌తోపాటు అత్యధికంగా సంక్షేమాన్ని అందించిన రాష్ట్రంగా దేశంలోనే తెలంగాణ నిలవడం గర్వకారణం. ఈ ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుంది. 2014కు ముందు ఉమ్మడి ఏపీలో వృద్ధులు, వితంతువుల పింఛన్ రూ.200 కాగా, దివ్యాంగుల పింఛన్ రూ.500 మాత్రమే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2014లో ఆసరా పేరిట దివ్యాంగుల ఫింఛన్‌ను ఏకంగా రూ.1,500కు పెంచారు. 2019 జూన్‌లో దానిని రూ.3,016కు, 2023 జూలైలో రూ.4,016కు పెంచారు. దేశంలో ఏపీ మినహా అన్ని రాష్ట్రాల్లో దివ్యాంగులకు గరిష్ఠంగా అందుతున్న ఫింఛన్ రూ.1,500 నుంచి రూ.2 వేలు మాత్రమే. ఒక్క తెలంగాణలోనే కేసీఆర్ పుణ్యమాని దివ్యాంగులకు రూ.4,016 పింఛన్ అందుతున్నది. 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ హయాంలో ఆసరా పథకం కింద అభాగ్యులకు ఇచ్చిన ఫించన్లు రూ.58 వేల కోట్లు. అందులో ఒక్క దివ్యాంగ సమాజానికి ఇచ్చిన పింఛన్ మొత్తం రూ.10 వేల కోట్ల పైమాటే. కేసీఆర్ ప్రభుత్వం దివ్యాంగుల కోసం చేపట్టిన కార్యక్రమాలు రాష్ట్ర చరిత్రలో ఎప్పటికీ మరిచిపోలేని మైలురాళ్లుగా నిలిచిపోయాయి. దివ్యాంగుల ఫించన్‌ను రూ.500 నుంచి రూ.4,016కు పెంచడమే కాదు, దివ్యాంగులకు అప్పటివరకు అమలవుతున్న 3 శాతం రిజర్వేషన్లను 4 శాతానికి పెంచిన ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణే. అభాగ్యులు, అసహాయుల పట్ల కేసీఆర్‌కు ఉన్న ప్రేమకు ఇది నిదర్శనం. గ్రూప్-1, గురుకుల ఉపాధ్యాయ నియామకాల్లో 4 శాతం రిజర్వేషన్లను అమలుచేశారు. దివ్యాంగులకు వయోపరిమితిలో పదేండ్ల సడలింపు కూడా ఇచ్చారు. అంతేకాదు, వసతి గృహాల్లో భోజనం, ఉచిత వసతి కల్పించడమే కాదు, బ్రెయిలీ లిపి, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ లాంటి వాటిపై ప్రత్యేక శిక్షణ అందించారు. దివ్యాంగుల హక్కుల చట్టం-2016 అమల్లో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రతి జిల్లాలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి, అవసరమైన వారికి కృత్రిమ అవయవాలు, వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు, హియరింగ్ ఎయిడ్స్, బ్రెయిలీ కిట్స్ వంటివి ఉచితంగా అందజేశారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక కమిషన్‌తోపాటు రాష్ట్ర స్థాయి అడ్వైజరీ బోర్డును ఏర్పాటు చేశారు. అక్కడ దివ్యాంగుల కోసం ర్యాంపులు, ప్రత్యేక మరుగుదొడ్లు, వీల్‌చైర్ రోడ్లు నిర్మించారు. ఆ తర్వాత రాష్ట్రంలోని ప్రతి గ్రామంలోనూ ఈ దిశగా చర్యలు తీసుకున్నారు. కేసీఆర్ సర్కార్ చొరవను కేంద్ర ప్రభుత్వం ప్రశంసించడం విశేషం. 20142023 మధ్య కేసీఆర్ పాలనలో దివ్యాంగుల సంక్షేమంలో దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ నిలిచింది. ఆర్థిక సహాయం నుంచి విద్య, ఉద్యోగం, గౌరవప్రదమైన జీవనం వరకు- ప్రతి రంగంలోనూ దివ్యాంగులను ఆదరించే, సాధికారత కల్పించే విధానాలను కేసీఆర్ అమలు చేశారు. ఈ కారణంగానే దివ్యాంగుల స్వర్గధామం తెలంగాణ అనే మాట సార్థకమైంది. కేసీఆర్ పాలనలో దివ్యాంగులు పొందిన గౌరవం, ఆర్థిక భద్రత, సామాజిక గుర్తింపు రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో తిరోగమించింది. అధికారంలోకి రావడానికి దివ్యాంగుల ఫించన్‌ను రూ.6 వేలకుబీ వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల ఫించన్‌ను రూ.4 వేలకు పెంచుతామని, ప్రభుత్వ ఉద్యోగులు సహా ఇంట్లో ప్రతి ఒక్కరికీ ఫించన్ ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ, రెండేండ్లయినా ఆ హామీలను అమలు చేయడం లేదు. అధికారం కోసం కోతలు కోసిన కాంగ్రెస్ గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఫించన్లను పెంచకపోగా ఉన్నవాటికి కోత కోస్తున్నది. అందాల పోటీలకు, అబద్ధాల ప్రచారాలకు రూ.వందల కోట్లు కుమ్మరిస్తున్న ప్రభుత్వానికి దివ్యాంగులకు చేయూతనివ్వడానికి మాత్రం మనసు రావడం లేదు. అప్పుల పేరుతో అబద్ధాలు ప్రచారం చేస్తూ అభాగ్యులను తిప్పలు పెడుతున్నది. కాంగ్రెస్ సర్కార్‌కు కాంట్రాక్టర్ల మీద, కమీషన్ల మీద ఉన్న ప్రేమలో ఇసుమంతైనా దివ్యాంగులపై ఉంటే బాగుండేది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2023 డిసెంబర్ నుంచే పింఛన్లను పెంచుతామని నాడు రేవంత్‌రెడ్డి కోతలు కోశారు. 'ఇప్పుడు ఫించన్ తీసుకుంటే రూ.2 వేలే, రూ.4 వేలే. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకుంటే రూ.4 వేలు, రూ.6 వేలు' అని గప్పాలు కొట్టారు. కానీ, ఇప్పటి వరకు పింఛన్లు పెంచకుండా మొఖం చాటేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆసరా పింఛన్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.14,628.91 కోట్లు కేటాయించింది. 2025 మార్చి నాటికి అందులో రూ.10,514.32 మాత్రమే ఖర్చు చేసింది. రూ.4,114.59 కోట్ల నిధులను ఖర్చు చేయకపోవడం గమనార్హం. 2024 అక్టోబర్ నాటికి 11 రకాలు కలిసి 44,49,767 మందికి ఆసరా పింఛన్లు అందుతుండగా, నేడు 42,51,331 మందికే పింఛన్లు వస్తున్నాయి. నాడు 5,14,422 మంది దివ్యాంగులకు పింఛన్లు వస్తుండగా, నేడు 4,90,044 మందికి మాత్రమే పింఛన్లు వస్తుండటం శోచనీయం.

# ఆర్ఎఫ్.సి.ఎల్ శ్రీ చైతన్య
# పాఠశాలపై చర్యలు తీసుకోవాలి..

ప్రత్యేక తరగతుల పేరిట విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న వైనం....

విద్యాధికారులు వెంటనే స్పందించాలి...

ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం...




గోదావరిఖని,**ఆకాంక్ష డిసెంబర్ 13 :** ప్రభుత్వ సెలవుల్లో పాఠశాలను నిర్వహిస్తున్న ఆర్ఎఫ్.సి.ఎల్ శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ... విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే, ప్రభుత్వ సెలవు దినాల్లో పాఠశాలను నిర్వహిస్తూ, విద్యార్థులకు అసలు ఏం సందేశం ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఆనందంగా గడపడానికి ప్రభుత్వ సెలవు దినం ఉన్నప్పటికీని,కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతుల పేరిట పాఠశాలలను నడుపుతున్నారని,నియమ నిబంధనలు పాటించకుండా, జీవోలను తుంగలో తొక్కుతూ సెలవు దినం రోజున కూడా పాఠశాలలను నడుపుతూ, విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆయన అన్నారు. విద్యార్థుల మానసిక స్థితిగతులను పట్టించుకోకుండా జిపిఏ లే లక్ష్యంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని ఆయన అన్నారు.ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల స్వలాభం కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, ఇలాంటి పాఠశాలలపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వ సెలవు రోజున ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గుండేటి తరుణ్, జశ్వంత్,అభిలాష్,సజన్, కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల అమ్మవారిని దర్శించుకున్న
# నూతన సర్పంచ్ దండం సుశీల దుర్గేష్...



పాపన్నపేట.**ఆకాంక్ష డిసెంబర్ 13 :** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సన్‌పల్లి గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ దండం సుశీల దుర్గేష్ అతి పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వన దుర్గ మాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి గ్రామ శ్రేయస్సు, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలి దర్శనంగా ఏడుపాయల అమ్మవారిని దర్శించుకోవడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ మహమ్మద్ సిరాజ్, గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం భక్తులను ఆకర్షించింది.

# మృతున్ని కుటుంబానికి ఆర్థిక సహాయం....



పాపన్నపేటఆకాంక్ష **డిసెంబర్ 13 :** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నార్సింగి గ్రామానికి చెందిన సిసా కమ్మరి సోలంకి హీరమాన్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు శుక్రవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న నార్సింగి గ్రామ సర్పంచ్ దారబోయిన మల్లేశం మృతున్ని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.తమ వంతుగా బాధిత కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి ఎలాంటి సహాయం కావాలన్నా, తాను అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏ ఆపద వచ్చినా నేను ఉన్నానంటూ భరోసా కలిపించి ఆర్థిక సహాయం అందించినందుకు సర్పంచ్ దారబోయిన మల్లేశంకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఆయన వెంట మాజీ సర్పంచ్ జిన్నా చంద్రయ్య, వార్డు సభ్యులు గోల్ల సాయిలు,గాండ్ల గణేష్ ఫిరంగి శేట్టాగౌడ్,గాండ్ల నర్సింలు, ఫిరంగి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత గ్రామపంచాయతీ
# ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం..

నాగర్‌కర్నూల్.**ఆకాంక్ష డిసెంబర్ 13 :** నాగర్‌కర్నూల్ జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ క్షేత్రస్థాయిలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు. తిమ్మాజీపేట మండల కేంద్రంలోని గుడ్ షెఫర్డ్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఆయన సందర్శించి, పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను నిశితంగా తనిఖీ చేశారు.పోలింగ్ విధులకు గైర్హాజరైన సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. అనధికారికంగా విధులకు హాజరుకాని సిబ్బంది పేర్లను సస్పెన్షన్‌కు సిఫారసు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అధికారి, సిబ్బంది అత్యంత బాధ్యతతో, అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన సామాగ్రిని విడివిడిగా సిద్ధంగా ఉంచాలని, బ్యాలెట్ పత్రాల ప్యాకింగ్‌లో అత్యంత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.పోలింగ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది రవాణా వాహనాలను కూడా కలెక్టర్ పరిశీలించి, సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా మైక్రో అబ్జర్వర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. కీలక పోలింగ్ సామాగ్రి తరలింపునకు తప్పనిసరిగా సాయుధ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అనంతరం తిమ్మాజీపేట మండలం అవంచ గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి డీఈఓ రమేష్ కుమార్‌తో పాటు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల షెడ్యూల్‌ను
# వెంటనే సవరించాలి..

ఎస్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రమేష్



నాగర్‌కర్నూల్.**ఆకాంక్ష డిసెంబర్ 13 :** ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ 33 రోజుల పాటు సుదీర్ఘంగా కొనసాగడం విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై తీవ్రమైన మానసిక ఒత్తిడిని కలిగిస్తోందని ఎస్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రమేష్ అన్నారు. ఈ విధానం అశాస్త్రీయమని పేర్కొంటూ పరీక్షకు పరీక్షకు మధ్యలో కనీసం ఒక రోజు ప్రిపరేషన్‌కు అవకాశం కల్పించేలా షెడ్యూల్‌ను వెంటనే సవరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.శ్రీధర్‌రావు, ఎస్.మురళితో కలిసి ఒక ప్రకటన విడుదల చేశారు.33 రోజుల పాటు పరీక్షలు నిర్వహించడం వల్ల పరీక్షల ఫలితాల వెల్లడిలో ఆలస్యం జరిగే అవకాశముందని, దీని కారణంగా విద్యార్థులు పాలిటెక్నిక్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన సమయం కోల్పోతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ షెడ్యూల్ ప్రభావం హోమ్ ఎగ్జామ్స్‌పై కూడా పడుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా మార్చి 14 రెండో శనివారం సెలవు దినం అయినప్పటికీ ఆ రోజున ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్ష నిర్వహించడం సమంజసం కాదని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మానవీయ దృక్పథంతో ప్రభుత్వం స్పందించి పరీక్షల షెడ్యూల్‌ను పునఃపరిశీలించి సవరించాలని ఎస్‌టీయూ నేతలు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం...




నాగర్‌కర్నూల్.**ఆకాంక్ష డిసెంబర్ 13 :** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల కేంద్రంలో శనివారం పశుల సత్యనారాయణ, సాకేత్ స్వామీల ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తొలిసారిగా మాలధారణ చేపట్టిన సాకేత్ అయ్యప్ప స్వామి నిత్య పూజలు, నియమ నిష'లతో దీక్షను పూర్తి చేయగా, మండలంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు హాజరయ్యారు.సాకేత్ స్వామి ఏర్పాటు చేసిన ప్రత్యేక అయ్యప్ప మండపాన్ని పూలతోరణాలు, విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. మాలధారణ చేసిన స్వాములు భక్తి గీతాలు ఆలపిస్తూ, నృత్యాలు చేస్తూ, ఆర్కెస్ట్రా నడుమ స్వామివారి ఊరేగింపును నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య అయ్యప్ప పడిపూజ కార్యక్రమం కొనసాగగా, అయ్యప్ప భజనల్లో భక్తులు లీనమయ్యారు. అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించి, అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కుమ్మరి శ్రీను, పులేందర్ రెడ్డి, ఇండ్ల శ్రీను, ఊరువిండి పవన్, భాను ప్రకాష్ రెడ్డి, ఐల మోనిశేఖర్, తెప్పశ్రీను తెప్పతో పాటు పలువురు అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల సందర్శించిన మానవ
# హక్కుల,అవినీతి నిర్మూలన సంస్థ నేతలు...





పెద్దపల్లిబ్యూరో.**ఆకాంక్ష డిసెంబర్ 13 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్‌నగర్‌లో ఉన్న ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ పాఠశాలను మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ పెద్దపల్లి జిల్లా చైర్మన్ అలువాల రాజేందర్, కమాన్‌పూర్ మండల చైర్మన్ వీరబోయిన నవ్య సందర్శించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బెంచీలు లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న సమాచారంతో వారు పాఠశాలకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు ఉర్దూ మీడియం, ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న విద్యార్థులు కూర్చోవడానికి సరైన బెంచీలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థులు, ఉపాధ్యాయులు వారి దృష్టికి తీసుకువచ్చారు. కనీస వసతులు లేకపోతే పిల్లలు మనసుపెట్టి చదవడం ఎలా సాధ్యమవుతుందన్న ఆవేదనను జిల్లా చైర్మన్ అలువాల రాజేందర్ వ్యక్తం చేశారు.ఈ విషయమై సంబంధిత ఎంఈఓను ప్రశ్నించిన రాజేందర్, జిల్లాలోని ఇతర ప్రభుత్వ పాఠశాలలకు బెంచీలు వచ్చినప్పటికీ అమర్‌నగర్ అప్పర్ ప్రైమరీ పాఠశాలకు ఎందుకు రాలేదన్న అంశాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు తక్షణమే చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.మానవ హక్కుల పరంగా విద్యార్థులకు పూర్తి భరోసా ఇస్తూ, వీలైనంత త్వరగా పాఠశాలకు బెంచీలు వచ్చేలా తమ వంతు ప్రయత్నం చేస్తామని అలువాల రాజేందర్ తెలిపారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు కోరారు.

# చిన్న ఓదాల ఉప సర్పంచ్‌గా
# వేముల శ్రావణ్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక...



మంథని.**ఆకాంక్ష డిసెంబర్ 13 :** మంథని మండలం చిన్న ఓదాల గ్రామ ఉప సర్పంచ్‌గా వేముల శ్రావణ్ కుమార్‌ను వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో చిన్న ఓదాల గ్రామ 4వ వార్డు సభ్యుడిగా వేముల శ్రావణ్ కుమార్ గెలుపొందిన విషయం తెలిసిందే. అనంతరం గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో ఆయనను ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సర్పంచ్‌తో పాటు తోటి వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిన్న ఓదాల గ్రామ సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ అందరి సహకారంతో ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు.

## పోగు బంధంతో ఫోన్ బంధం
# సిరిసిల్ల నేతన్న అదుతే సృష్టి...



సిరిసిల్ల,**ఆకాంక్ష డిసెంబర్ 13 :** సిరిసిల్ల నేతన్నల నైపుణ్యం మరో సారి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. సంప్రదాయ మగ్గాన్ని ఆధునిక సాంకేతికతతో సమన్వయం చేస్తూ సిరిసిల్లకు చెందిన ప్రముఖ నేతకార్మికుడు నల్ల విజయ్ కుమార్ రూపొందించిన 'క్యూ ఆర్ కోడ్' శాలువాను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం హైదరాబాద్ నందినీనగర్ నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతన్న ప్రతిభను కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. పోగు బంధంతో ఫోన్ బంధం' అనే వినూత్న కాన్సెప్ట్‌తో రూపొందించిన ఈ శాలువా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శాలువాపై నేసిన క్యూ ఆర్ కోడ్‌ను మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేస్తే తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ప్రముఖ దేవాలయాలు, చారిత్రక కట్టడాల సమాచారం దర్శనమిస్తుంది. అలాగే కేసీఆర్ హయాంలో చేపట్టిన మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టుల ప్రాధాన్యం, యాదాద్రి ఆలయాల వైభవం వంటి అంశాలు ఈ కోడ్‌లో సమగ్రంగా పొందు పరచడం విశేషం. కేవలం 15 రోజుల వ్యవధిలో ఈ అదుతే శాలువాను పూర్తి చేయడం విజయ్‌కుమార్ కృషికి నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా నల్ల విజయ్‌కుమార్ మాట్లాడుతూ, తన తండ్రి గతంలో అగ్గిపెట్టెలో ఇమిడే చీర తయారు చేసి గుర్తింపు పొందారని, ఆయనే తనకు సూర్తీ అని చెప్పారు. తాను గతంలో రంగులు మారే చీర, అగ్గిపెట్టెలో పట్టే చీర రూపొందించినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకోవడం తన జీవితంలో మరిచిపోలేని ఘట్టమని తెలిపారు. కేసీఆర్ తెలంగాణకు చేసిన అభివృద్ధిని, రాష్ట్ర వారసత్వ సంపదను పది మందికి తెలియజేయాలనే సంకల్పంతోనే ఈ క్యూ ఆర్ కోడ్ శాలువాను రూపొందించినట్లు పేర్కొన్నారు. సిరిసిల్ల ఎప్పుడూ కొత్త ఆవిష్కరణలకు అడ్డాగా నిలుస్తుందనే విషయాన్ని చాటడమే తన లక్ష్యమని చెప్పారు.ఈ శాలువాను కేటీఆర్ చేతుల మీదుగా కేసీఆర్‌కు అందజేయాలనే కోరికను వ్యక్తం చేయగా, కేటీఆర్ తప్పకుండా అందజేస్తామని హామీ ఇచ్చినట్లు విజయ్‌కుమార్ తెలిపారు. నేతన్నలకు కేటీఆర్ ఎల్లప్పుడూ అండగా నిలిచి ప్రోత్సహిస్తున్నారని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని వినూత్న ఆవిష్కరణలు తీసుకొస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ రావుల చంద్రశేఖరరెడ్డి, సీనియర్ నాయకులు జాన్సన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రెండోవిడత గ్రామపంచాయతీ
# ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు...



నాగర్ కర్నూల్,**ఆకాంక్ష డిసెంబర్ 13 :** నాగర్ కర్నూల్ జిల్లాలో రేపు జరగనున్న రెండోవిడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో అదనపు ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించి, విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బందికి సమగ్రంగా బ్రీఫింగ్ ఇచ్చారు.జిల్లా వ్యాప్తంగా సుమారు 900 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. రెండోవిడత పోలింగ్ కొల్లాపూర్, కోడేరు, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, నాగర్ కర్నూల్, బిజినపల్లి, తిమ్మాజిపేట మండలాల పరిధిలోని మొత్తం 151 గ్రామాల్లో జరగనుంది. వీటిలో 42 గ్రామపంచాయతీలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి, అక్కడ ప్రత్యేక నిఘా, అదనపు బలగాలతో భద్రతను కట్టుదిట్టం చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు అదనపు ఎస్పీ వెల్లడించారు. పోలింగ్ సిబ్బంది, ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరగేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాల్లో నిరంతర పర్యవేక్షణ, గస్తీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లా పోలీసులు అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, శాంతి భద్రతలను కాపాడుతుందని స్పష్టం చేశారు.

# పెద్దపల్లి మంచిర్యాల జిల్లాల్లో 163 దీచీూ అమలు..



గోదావరిఖని.**ఆకాంక్ష డిసెంబర్ 13 :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం సెక్షన్ 163 దీచీూ అమలు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఆదివారం జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు ఫేజ్ ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో పాలకుర్తి, అంతర్గాం, జూలపల్లి, ధర్మారం మండలాలతో పాటు మంచిర్యాల జోన్ పరిధిలోని బెల్లంపల్లి, కన్నెపల్లి, భీమిని, తాండూర్, నేన్నెల, కాసిపేట్, వేమనపల్లి మండలాల్లో ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఉత్తర్వుల ప్రకారం ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఒకచోట గుమిగూడరాదని, సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధమైన సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఆదేశాలు డిసెంబర్ 12 ఉదయం 5 గంటల నుంచి డిసెంబర్ 14 ఎన్నికల కౌంటింగ్ పూర్తై ఫలితాల వెల్లడివరకు అమల్లో ఉంటాయని తెలిపారు.ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో
# ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు...

ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి : డీసీపీ బి. రామ్ రెడ్డి



పెద్దపల్లిబ్యూరో.**ఆకాంక్ష డిసెంబర్ 13 :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో రేపు జరగనున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఆదేశించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలకు లోబడి విధులు నిర్వర్తించాలని తెలిపారు.పోలింగ్ రోజు మాత్రమే కాకుండా, పోలింగ్ అనంతరం కౌంటింగ్ పూర్తయ్యే వరకు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి



ఉండి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద పాటించాల్సిన నియమ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లు, ఇంక్ బాటిల్స్ తదితర నిషేధిత వస్తువులు పోలింగ్ కేంద్రాలకు తీసుకురాకుండా క్షుణ?ంగా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో సమస్యలు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఏదైనా అనూహ్య పరిస్థితి ఏర్పడితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్లలో ఏదైనా సంఘటన చోటుచేసుకుంటే, క్షణాల్లో రూట్ మొబైల్ టీమ్‌లు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన ప్రత్యేక జాగ్రత్తలపై కూడా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష?, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాబోయే సమ్మక్క సారలమ్మ జాతరకు
# వేములవాడలో విస్తృత ఏర్పాట్లు..

వేములవాడ. **ఆకాంక్ష డిసెంబర్ 13 :** రాబోయే సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకుని వేములవాడలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు విస్త ృత ఏర్పాట్లు చేపడుతున్నారు. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాన్ని ద ృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాట్లను వేగవంతం చేశారు.భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లోని పార్కింగ్ ప్రాంతాల్లో తగిన విధంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. భక్తులు సేదతీరేందుకు చెరువు ప్రాంతాన్ని నీటితో నింపడంతో పాటు, శుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. దర్శనార్థం వచ్చే భక్తుల కోసం క్యూలైన్లను సక్రమంగా ఏర్పాటు చేసి, క్రమబద్ధమైన దర్శనానికి వీలుగా రంగులు వేసి మార్గదర్శకాలు ఏర్పాటు చేస్తున్నారు.అదేవిధంగా శుభ్రమైన మరుగుదొడ్లను ఏర్పాటు చేసి, తాగునీటి సౌకర్యాన్ని అందుబాటులో ఉంచుతున్నారు. భక్తులకు విశ్రాంతి కోసం ప్రత్యేక ప్రదేశాలను సిద్ధం చేస్తూ, భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తున్నారు. పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.సమ్మక్క సారలమ్మ జాతరను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తున్నాయని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులందరూ సహకరించి జాతరను విజయవంతం చేయాలని వారు కోరారు.

## వ్యవసాయ బావిలో విషపూరిత
# పాములను సురక్షితంగా వదిలివేత...
### స్నేక్ స్నాచర్ జగదీష్ సాహసం...

రాజన్న సిరిసిల్ల. **ఆకాంక్ష డిసెంబర్ 13 :** వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట రైతుల వేదిక సమీపంలోని ఒక వ్యవసాయ బావిలో రెండు విషపూరిత రక్తపింజర పాములు కనిపించటం స్థానిక రైతుల్లో తీవ్ర ఆందోళన స ృష్టించింది. బావి వద్దకు వెళ్ళడానికి భయపడిన రైతులు, వెంటనే వేములవాడ స్నేక్ స్నాచర్ జగదీష్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే జగదీష్ అవసరమైన రక్షణ పరికరాలను తీసుకుని హనుమాజీపేటకు చేరాడు. క్లిష్టమైన ఆపరేషన్‌లో ఆయన ధైర్యంగా బావిలోకి దిగి, రెండు పాములను ఎటువంటి హాని కలగకుండా పట్టుకున్నారు. పాములను సురక్షితంగా బయటకు తీయిన తరువాత, అవి మానవ సంచారం లేని అటవీ ప్రాంతంలో వదిలి వేయబడ్డాయి. ఈ చర్య ద్వారా రైతులు పెద్ద అపాయాన్ని తప్పించుకున్నారని తెలిపారు. జగదీష్ సాహసానికి స్థానికులు ప్రశంసలు కురిపించారు.రైతుల భద్రతా విషయాలను ముందుగా తీసుకొని పాము సమస్యను పరిష్కరించిన జగన్ సాహసం జిల్లాలోని ఇతర ప్రాంతాల కోసం ఒక సూర్తిదాయక ఉదాహరణగా నిలిచింది.

## వేములవాడ ఆలయ ప్రాంగణం
# పారిశుద్ధ్య పనులు ముమ్మరం...



రాజన్న సిరిసిల్ల.**ఆకాంక్ష డిసెంబర్ 13 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ స్వామి ఆలయ ప్రాంగణంలో విఐపి రోడ్డు, చెరువు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు శనివారం తేదీన ముమ్మరంగా చేపట్టబడ్డాయి. ఆలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించడం, చెరువు పరిసరాలను శుభ్రంగా ఉంచడం ముఖ్యంగా ప్రాధాన్యం ఇచ్చారు.ఆలయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, రాబోయే సమ్మక్క సారక్క అమ్మవార్ల జాతరకు ఆలయానికి వచ్చే భక్తులు సౌకర్యవంతమైన, శుభ్రమైన వాతావరణంలో దర్శనం చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక ద ృష్టి సారించామని పేర్కొన్నారు. వీధులు, రోడ్లు, చెరువు పరిసరాలు శుభ్రంగా ఉంచుతూ సానిటేషన్ మెరుగుపరిచే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. భక్తులు అసౌకర్యం లేకుండా, శుభ్రమైన వాతావరణంలో ఆలయ దర్శనం జరుపుకునేలా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడానికి అధికారులు, సిబ్బంది క ృషి చేస్తున్నారు.

## జోగులాంబగద్వాల్‌లో ఏడుగురు బ్లాక్ బెల్ట్ గ్రహీతలు...



వేములవాడ.**ఆకాంక్ష డిసెంబర్ 13 :** తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జోగులాంబగద్వాల్‌లో నిర్వహించిన ప్రత్యేక పుంసే సెమినార్‌లో అత్యంత ప్రతిభ కనబరిచిన ఏడుగురు క్రీడాకారులకు శనివారం బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లు ప్రసాదించబడ్డాయి. తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి గందె సంతోష్ కుమార్ మాట్లాడుతూ, వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. ఈ ఏడుగురు బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డన్ సాధించిన క్రీడాకారులు మంగళగిరి శ్రీనివాస్ (సుద్దాల), రాచకొండ విజయసింహచారి (నాంపల్లి), అవధూత రజినీకాంత్ (వేములవాడ), దండుగుల తిరుపతి (నాంపల్లి), దండుగుల దేవయ్య (నాంపల్లి), దండుగుల శంకర్ (నాంపల్లి), లోలపు రాజు (నాంపల్లి)లుగా ఉన్నారు. సర్టిఫికెట్లు కొరియన్ ఎంబసీ మెంబర్, ఇంటర్నేషనల్ రిఫరీ, మాస్టర్ వాన్ యంగ్ లీ చేతుల మీదుగా అందజేయబడగా, ఈ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శి శ్రీహరి కూడా అభినందనలు తెలిపారు.ఈ క్రీడాకారుల క ృషి, పట్టుదల తెలంగాణలో తైక్వాండో క్రీడ ప్రోత్సాహానికి ఒక గుర్తింపు అని కోశాధికారి సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

# రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు...
### - 700 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు...




రాజన్న సిరిసిల్ల.**ఆకాంక్ష డిసెంబర్ 13 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతిగా,పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శుక్రవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గారు ఈ మేరకు వివరాలు అందించారు.ఎస్పీ మహేష్ బి. ప్రకారం, తంగాలపల్లి పోలీసులు, పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి ప్రత్యేకంగా దిశానిర్దేశాలు అందజేయడం జరిగింది. పోలింగ్, కౌంటింగ్ పూర్తయ్యేవరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాలను వదిలి వెళ్లకూడదని సూచించారు. రెండవ విడత ఎన్నికల నిర్వహణకు రూట్ మొబైల్స్ 26, జోనల్ టీమ్స్ 07 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో), క్విక్ రియాక్షన్ టీమ్స్ 03, స్ట్రయికింగ్ ఫోర్స్ 02 ఏర్పాట్లు చేశారు. మొత్తం 700 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నారు. రూట్ మొబైల్ అధికారులు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.ఎస్పీ మహేష్ బి. వివరాల ప్రకారం, పోలింగ్ కేంద్రాల వద్ద లేదా రూట్లలో ఏవైనా చిన్న సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు ఎన్నికల కమిషన్ ఆదేశించిన నియమావళి పాటిస్తూ, పోలీసులు సహకరించి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించాలి అని ఎస్పీ అభ్యర్థించారు. ఇప్పటి వరకు జిల్లాలో 9 కేసులు నమోదు కాగా, రూ. 23,28,500/- నగదు సీజ్ చేయబడింది. అక్రమ మద్యంపై ద ృష్టి సారించి నిర్వహించిన దాడుల్లో 93 కేసుల్లో 1387 లీటర్ల మద్యం సీజ్, 224 కేసుల్లో 782 మందిని బైండోవర్ చేయడం జరిగింది. ఎస్పీ హెచ్చరించిన విధంగా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎవరికైనా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయి.ఎస్పీ మహేష్ బి. వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ.లు, ఎస్.ఐ. సిబ్బంది కూడా ఉన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల పునఃప్రారంభం...
### ఇంచార్జి కలెక్టర్ ఓటర్లకు పిలుపు...

రాజన్న సిరిసిల్ల,**ఆకాంక్ష డిసెంబర్ 13 :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ శనివారం పేర్కొన్నారు.ఈ సందర్భంగా, బోయినపల్లి, ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల్లో మూడో ఫేజ్ ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు పరిశీలించారు. ఇల్లంతకుంట జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలనకు వచ్చిన ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ కూడా పాల్గొన్నారు.ఇంచార్జి కలెక్టర్ వివరించినట్లుగా, ఈ నెల 14న ఆదివారం 77 గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలు, 530 వార్డుల ఎన్నికలు నిర్వహించనున్నారు. మూడు మండలాల్లో కలిపి 910 ప్రిసైడింగ్ అధికారులు, 1093 ఓపీఓలు విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఎస్ఈసీ నిబంధనల ప్రకారం అన్ని అధికారులు, సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు మరియు ఇతర ఎన్నికల సామగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే తరలించాల్సిందిగా సూచించారు. అదనంగా ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ అంశాలపై అవగాహన కల్పించారు.ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు, "పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న సిబ్బందితో అన్ని ఏర్పాట్లను పరిశీలించాం. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలి. మూడో ఫేజ్ ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందన్నారు. పరిశీలన కార్యక్రమంలో ఏఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, జిల్లా సహకార అధికారి రామక ృష?, నోడల్ అధికారి భారతి, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీఓ శశికళ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో ఘనంగా విక్టరీ
# వెంకటేష్ బాబు జన్మదిన వేడుకలు..



గోదావరిఖని**ఆకాంక్ష డిసెంబర్ 13 :** ప్రముఖ సినీ నటుడు విక్టరీ వెంకటేష్ జన్మదినం సందర్భంగా స్థానికంగా అభిమానులు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అభిమానులు ఆయన ప్రతిష్టను గౌరవిస్తూ, కానీ సామాజిక సేవా మెలుకువతో కూడిన కార్యక్రమాలను కూడా నిర్వహించారు.వీధి వాతావరణంలో అభిమాని సంఘం విజయ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి, వారి కుటుంబానికి అత్యవసర వైద్య ఖర్చులుగా రూ.6,000 నగదు అందజేయడం జరిగింది. అభిమానులు మాట్లాడుతూ, "విజయ్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని, కుటుంబానికి ధైర్యం కలిగాలని దేవుని ప్రార్థిస్తున్నాం" అని పేర్కొన్నారు. తదుపరి కార్యక్రమంలో గోదావరిఖనిలోని శ్రీనివాస్ థియేటర్ లో ప్రత్యేకంగా కేక్ కటింగ్ చేసి, సంగీతం, హాస్యం, ఆటలతో సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో సీనియర్ అభిమానులు రాసముల రామస్వామి, మహమ్మద్ రఫీ, ఆలకుంట రాజేందర్, చిప్పకుర్తి రాజు, గరిగంట కుమార్, పారుపల్లి వెంకటేష్, ఉప్పల వెంకటేష్, మోర కిషోర్, జూపాక శ్రీకర్, జడల రవి, కాంపెల్ల అనిల్, కాల్వల విశాల్, కటుకు వినయ్, సంతోష్, సంజయ్ తండి, దుర్గే తాండి, శ్రవణ్, రెహమాన్, ముత్తూట్ కుమార్, సబ్బని రాజేష్, చిరంజీవి ఫ్యాన్స్, గట్ల రమేష్, మహేష్ బాబు ఫ్యాన్స్ మెరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ప్రేక్షకుల నుండి జన్మదిన వేడుక ఘనంగా అభినందనలు పొందిన ఈ కార్యక్రమం, అభిమానుల ఉత్సాహాన్ని, సినీ వ్యక్తిత్వం పట్ల వారి ప్రేమను ప్రతిబింబించింది.

## పొదుపు మహిళా సంఘాల్లో
# నకిలీ నోటు కలకలం....



వేములవాడ,**ఆకాంక్ష డిసెంబర్ 13 :** వేములవాడ పురపాలక సంఘం పరిధిలోని మహిళా పొదుపు సంఘాల్లో నకిలీ నోటు నేపథ్యంలో కలకలం రేకెత్తింది. స్థానికులు మాట్లాడుతూ, బ్యాంకు ద్వారా వడ్డీ రహిత రుణాలు పొందిన మహిళా సంఘాలు ప్రతి నెల రుణ చెల్లించాల్సి ఉందని, అయితే నగదు చెల్లింపులో సభ్యుల నుండి వచ్చిన రూ.500 నోట్లలో నకిలీ నోటు గుర్తింపు అయ్యిందని తెలిపారు.ఈ పరిస్థితి మహిళా సంఘాల ప్రతినిధులలో భయాందోళనకు కారణమైంది. సంఘాధికారులు ఇప్పటికే సభ్యుల నోట్లను పరిశీలిస్తూ, నకిలీ నోట్ల గుర్తింపు కోసం జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్థానికంగా ఈ ఘటన మహిళల మధ్య చర్చలకు దారి తీసిందని, రుణ చెల్లింపులో సమస్యలు రావడం వల్ల సంఘాల నిర్వహణపై ప్రభావం పడుతుందనేది సమస్యగా మారిందని వేదికలు వెల్లడించాయి.ప్రభావిత మహిళా సంఘాలు సభ్యులను నకిలీ నోట్ల నుండి జాగ్రత్తగా ఉండమని కోరుతూ, రుణ చెల్లింపులు నిష్పక్షపాతంగా జరిగేలా క ృషి చేయనున్నారు.

## ఇందుర్తి గ్రామంలో వినూత్న ఆలోచన....
### సర్పంచ్ అభ్యర్థులకు గ్రామ మేనిఫెస్టో అందజేత...



ఓదెల,**ఆకాంక్ష డిసెంబర్ 13 :** ఓదెల మండలం ఇందుర్తి గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేసిన అభ్యర్థులకు యువకుడు శ్రీనివాస్ యాదవ్ గ్రామ సమస్యలతో కూడిన మేనిఫెస్టోను రూపొందించి అందజేశారు. గ్రామంలోని ప్రధాన సమస్యలు, అవసరాలు, వాటి పరిష్కారం కోసం ఉద్దేశించిన పాయింట్లను మేనిఫెస్టోలో వివరిస్తూ, అభ్యర్థుల ద ృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమం గ్రామ ప్రజల తరపున జరిగింది. ముఖ్యంగా, సానుకూల మార్పులు కోసం సూచనలతో రూపొందించిన మేనిఫెస్టోను అందజేసిన సందర్భంగా, అభ్యర్థులు గ్రామ సమస్యలను ద ృష్టిలో ఉంచి త్వరిత పరిష్కారం కోసం క ృషి చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలు శ్రీనివాస్ యాదవ్ చేసిన ఈ వినూత్న ప్రయత్నాన్ని ప్రశంసిస్తూ, గ్రామ రాజకీయాల్లో నిర్మాణాత్మక చొరవలకు ఉదాహరణగా తీసుకున్నారు. యువకుడు చేసిన ఈ ప్రయత్నం ప్రజాస్వామ్యానికి కొత్త ఉత్సాహాన్ని నింపింది మరియు స్థానిక రాజకీయాల్లో ప్రతిభావంతమైన మార్గదర్శకత్వానికి సంకేతంగా నిలిచింది.గ్రామ మేనిఫెస్టో అందజేత ద్వారా, ప్రతీ అభ్యర్థి తమ ప్రణాళికల్లో గ్రామ సమస్యల పరిష్కారాన్ని ప్రధానంగా ఉంచాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం స్పష్టంగా గుర్తు చేసింది.

## ఇందుర్తి గ్రామంలో ఎమ్మెల్యే
# విజయరామరావు పర్యటన...



ఓదెల.**ఆకాంక్ష డిసెంబర్ 13 :** ఓదెల నియోజకవర్గంలోని ఇందుర్తి గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే విజయరామరావు శనివారం విస్త ృతంగా పర్యటించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ అభ్యర్థులను బలపరిచే కార్యక్రమంలో స్వయంగా పాల్గొని ప్రజలను కలిసి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రూపునారాయణపేట గూడెం, గుంపుల, ఇందుర్తి, శానగొండ, పోత్కపల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలను తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టనున్న అభివ ృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఇందుర్తి గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కంకణాల లావణ్య భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యే విజయరామరావు ఘనంగా బలపరిచారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి కంకణాల లావణ్య %--% భాస్కర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు.గ్రామంలో రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు చేరేలా, ప్రతి సమస్యకు పరిష్కారం లభించేలా తాను స్వయంగా ముందుండి చూసుకుంటానని ఎమ్మెల్యే విజయరామరావు హామీ ఇచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును ప్రకటించారు.

# సైలెన్స్ పీరియడ్‌లో ఎన్నికల ప్రచారం...
### సిరిసిల్లకు చెందిన వ్యక్తిపై కేసు నమోదు...

రాజన్నసిరిసిల్ల.**ఆకాంక్ష డిసెంబర్ 13 :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా అమలులో ఉన్న 48 గంటల సైలెన్స్ పీరియడ్‌ను ఉల్లంఘించి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఘటనలో సిరిసిల్లకు చెందిన ఓ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండల పరిధిలోని కేసీఆర్ నగర్‌లో ఎన్నికల ప్రచారం జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఇంచార్జ్ కన్నవేణి సంజీవ్ వెంటనే చర్యలు చేపట్టారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఎస్సైకి ఫిర్యాదు అందజేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల మేరకు సిరిసిల్ల అశోక్ నగర్‌కు చెందిన రిక్కమల్ల సంపత్ (తండ్రి: మల్లేశం) సైలెన్స్ పీరియడ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు.ఈ ఫిర్యాదు ఆధారంగా రిక్కమల్ల సంపత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నామని, సైలెన్స్ పీరియడ్‌లో ప్రచారం నిర్వహించినా, ఓటర్లను మభ్యపెట్టినా, బెదిరింపులకు పాల్పడ్డా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై ఉపేంద్ర చారి హెచ్చరించారు.అలాగే ఎన్నికల సమయంలో తంగళ్ళపల్లి మండలంలో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినా, అనధికారిక ప్రచారంలో పాల్గొన్నా తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

## గ్లోబల్ సమ్మిట్‌తో రియల్ రైజింగ్..
# ఫ్యూచర్ సిటీకి విశ్వవ్యాప్త గుర్తింపు!




'భారత్ ఫ్యూచర్ సిటీ ఇప్పటివరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క. తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమ్మిట్' సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న మాటలివి. అవును..నిజంగా ఇది భవిష్యత్ నగరమే అని వివిధ వర్గాలు సైతం అంగీకరిస్తున్నాయి. మారుతున్న పరిస్థితులు..పెరిగిన జనాభా.. అందివస్తున్న సాంకేతికత.. భవిష్యత్ అవసరాలను ద ృష్టిలో పెట్టుకుని రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల కేంద్రంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీకి ఆర్థిక సదస్సు తర్వాత ప్రపంచ వ్యాప్తంగా సరికొత్త గుర్తింపు వచ్చింది. పెట్టుబడులకు భద్రత చేకూరి పరిశ్రమల స్థాపనకు విదేశీ కంపెనీలు ఆసక్తి చూపిస్తుండడంతో రానున్న రోజుల్లో ఎంతో మందికి ఉపాధి లభించనున్నది. పది జోన్లుగా అభివ ృద్ధి చేసేందుకు చేపడుతున్న పటిష్ట ప్రణాళికలపై అన్ని వర్గాలకు సమ్మిట్ తర్వాతే ఓ స్పష్టత వచ్చింది. మొత్తంగా ఫ్యూచర్ సిటీకి గేమ్ ఛేంజర్ గా నిలిచిన సమ్మిట్.. రియల్ ఎస్టేట్ రంగానికి సైతం కొత్త ఊపును తీసుకొచ్చింది. చుట్టూ పచ్చదనం.. విశాలమైన రహదారులు.. లక్షలాదిమంది నివసించేలా నివాస ప్రాంతాలు.. వాణిజ్య క్లస్టర్లు, ఐటీ కంపెనీలు.. బహుళ జాతి సంస్థలు ఒక చోట.. వీటన్నింటికి దూరంగా పరిశ్రమలు. ఇలా.. పర్యావరణ హితంగా, కాలుష్య రహితంగా నాలుగో మహానగరం సిద్ధమవుతోంది. ఫ్యూచర్ సిటీ కోసం ఇప్పటికే ప్రభుత్వం 13,972 ఎకరాలను సిద్ధం చేసి ఉంచగా.. మరో 15 వేల ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించి మొత్తం 30 వేల ఎకరాల్లో భావి నగరం ప్రణాళికా బద్ధంగా రూపుదిద్దుకుంటోంది. పెద్ద ఎత్తున టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయడంతోపాటు లక్షలాది మంది ఈ ప్రాంతంలో నివసించేలా అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికలను అమలుపరుస్తోంది. పది జోన్లుగా విభజించి అన్ని జోన్లలో పెట్టుబడులు పెట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంటోంది. విద్యా సంస్థలు, ఆసుపత్రులు, రెస్టారెంట్లు, ఏకో టూరిజంతోపాటు అన్ని వసతులు నవ నగరంలో ఏర్పాటు కానున్నాయి. జూపార్క్?లు, సినీ స్టూడియోలు, థియేటర్లు కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు కానున్నాయి. మలక్‌పేట్‌లో 150 ఎకరాల్లో ఉన్న హైదరాబాద్ రేస్ క్లబ్‌ను ఇక్కడకు తరలించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. బీసీసీఐ కూడా ఈ ప్రాంతంలో అతిపెద్ద స్టేడియం నిర్మించేందుకు సంకల్పిస్తోంది. స్థిరాస్థి పెట్టుబడులకు అనుకూలం.. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ మహానగరానికి దక్షిణ దిశలో ఉన్న ఫ్యూచర్ సిటీకి కొత్త ఊపును తీసుకొచ్చింది. భవిష్యత్ నగరంపై ఆశలు చిగురిస్తుండడం.. నలుమూలల నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ ఉండడం..వంటివి రియల్ రంగానికి దోహదపడుతున్నాయి. ఫోర్త్ సిటీ నుంచి అమరావతి వరకు 211 కి.మీ.ల మేర 12వరుసల గ్రీన్ ఫీల్డ్? ఎక్స్???ప్రెస్ హైవేను నిర్మించేందుకు రెండు తెలుగు రాష్ట్రాలు ఆలోచన చేస్తున్నాయి. ఇప్పటికే నగరానికి వెలుపల ఉన్న బాహ్య, అంతర్గత వలయాలతోపాటు త్వరలోనే కార్యరూపంలోకి రానున్న ప్రాంతీయ వలయ రహదారికి.. అక్కడి నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ ఉండేలా పెద్ద ఎత్తున రేడియల్ రోడ్లను నిర్మిస్తున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి మీర్‌ఖాన్‌పేట్ వద్ద నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్శిటీ వరకు మెట్రో కారిడార్ డీపీఆర్ తయారీ కోసం సర్వే పనులు చకచకా సాగుతున్నాయి. శంషాబాద్ నుంచి చెన్నై వరకు బులెట్ ట్రైన్ కోసం సైతం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. శంషాబాద్ విమానాశ్రయంతోపాటు ఓఆర్ఆర్ వంటి మెరుగైన రవాణా సదుపాయం ఉన్న ఫోర్త్ సిటీ వైపుగానే కంపెనీల ఏర్పాటుకు చాలా వరకు సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. ఇటీవల గ్లోబల్ సమ్మిట్ లో పెద్ద పెద్ద కంపెనీలు రూ.5.78 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకోవడానికి కనెక్టివిటీ కూడా ఓ కారణంగా చెబుతున్నారు. ఇన్ని అనుకూలత నేపథ్యంలో నెట్ జీరో సిటీలో నివాసాలు ఏర్పాటు చేసుకుంటే అన్ని రకాలుగా ప్రయోజకంగా ఉంటుందని వివిధ వర్గాలు భావిస్తున్నాయి. ఇతర ప్రాంతాలతో పోలిస్తే.. ఇక్కడ భూముల ధరలు సైతం కాస్త తక్కువగానే ఉండడం వల్ల కూడా ఈ ప్రాంతంలో కొనుగోళ్లకు చాలామంది ఆసక్తి కనబరుస్తున్నారు. ఇప్పటికే ఫ్యూచర్ సిటీ చుట్టూ వెంచర్లు పెద్ద ఎత్తున వెలిశాయి. కొద్దిరోజుల క్రితం వరకు క్రయ విక్రయాలలో స్తబ్దత కొనసాగగా.. సమ్మిట్ తర్వాత లే అవుట్లలో సైట్ విజిట్‌లు జోరందుకున్నట్టు తెలుస్తోంది. గ్లోబల్ సమ్మిట్ కాదు.. సంకల్పం : ఎన్. జయదీప్ రెడ్డి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కేవలం ఒక సమావేశం కాదు.. ఇది ప్రభుత్వ ద ృఢ సంకల్పానికి స్పష్టమైన ప్రకటన. రైజింగ్ – 2047 విజన్ డాక్యుమెంట్ రియల్ ఎస్టేట్ రంగానికి దీర్ఘకాలిక ప్రణాళికలకు అవసరమైన స్థిరత్వాన్ని, విశ్వాసాన్ని అందిస్తుంది. %జఖ=జు,ాఖ=జు, =ా=జు%లకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమ్మిళిత వ ృద్ధి సాధ్యమవుతుంది. దీంతో కోర్ అర్బన్ రీజియన్‌కు బయటనున్న ప్రాంతాల్లో గ ృహాలు, వాణిజ్య స్థలాలు, పారిశ్రామిక పార్కులపై బలమైన డిమాండ్‌ను స ృష్టిస్తుంది. ఇటీవల నిర్వహించిన ప్రైమ్ భూముల వేలంపాటల్లో రికార్డు ధరలు పలకడం పెట్టుబడిదారుల విశ్వాసానికి నిదర్శనం. ఇది హైదరాబాద్ తదుపరి వ ృద్ధికి బాటలు వేస్తుంది. గ ృహాలకు డిమాండ్ : క్రాంతి కిరణ్ రెడ్డి పెట్టుబడుల పరిమాణం ఐటీ, తయారీ, వినోదం, లాజిస్టిక్స్ వంటి అనేక రంగాల్లో భారీగా ఉద్యోగాల స ృష్టికి దోహదపడుతుంది. దీని వల్ల అన్ని వర్గాల ప్రజలకు గ ృహావాసాలపై డిమాండ్ పెరుగుతుంది. తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే ప్రభుత్వ దూరద ృష్టితో కూడిన ప్రణాళికకు క్రెడాయ్ హైదరాబాద్ పూర్తిగా మద్దతు తెలుపుతుంది. నాణ్యమైన, సుస్థిరమైన, రెరా–నియంత్రిత ప్రాజెక్టుల అభివ ృద్ధికి కట్టుబడి ఉంది.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు గుడ్ న్యూస్.. నియామక
# పత్రాల అందజేతకు ముహూర్తం ఖరారు



మరో వినూత్న కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు. కానిస్టేబుల్ అభ్యర్థుల(స్వయంగా తన చేతులు మీదుగా నియామక పత్రాలు అందజేయాలని నిర?యించారు. 6వేల మంది కానిస్టేబుళ్లకు ఈ నెల 16న నియామక పత్రాలు ఇవ్వనున్నట్లు ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 6 వేల మంది కానిస్టేబుళ్లను భర్తీ చేసింది. నియామక పత్రాలు అందజేసేందుకు తాజాగా కసరత్తులు ప్రారంభించింది. గుంటూరు జిల్లా మంగళగిరి ఆరో బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమానికి కానిస్టేబుల్ అభ్యర్థుల కుటుంబ సభ్యులు హాజరయ్యేలా చర్యలు చేపట్టింది. ఇప్పటికే హోంమంత్రి అనిత, జిల్లా పోలీస్ అధికారులు ఈ ఏర్పాట్లను పరిశీలించారు. ఇక నియామక పత్రాలు అందుకున్న కానిస్టేబుళ్లకు డిసెంబర్ 22 నుంచి శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమాన్నిసైతం సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ నెల 16నే ప్రారంభంకానుంది. మొత్తం 9 నెలలపాటు కానిస్టేబుళ్లకు శిక్షణ ఇస్తారు. రెండు విడుతల్లో ట్రైనింగ్ పూర్తి చేశారు. తొలుత నాలుగున్నర నెలలపాటు శిక్షణ ఉంటుంది. ఆ తర్వాత వారం పాటు సెలవులు ఇస్తారు. అనంతరం మరో నాలుగున్నర నెలలపాటు శిక్షణ ఇస్తారు. ఆ తర్వాత పోస్టింగులు ఇవ్వనున్నారు.

## మధ్యతరగతి ప్రజలు కూడా కొనుగోలు చేయొచ్చు..

# మార్కెట్లోకి చీపెస్ట్ కారు.. ఫీచర్లు చూస్తే స్టన్నింగ్




త్వరలో ప్రముఖ కార్ల సంస్థ నిస్సాన్ మరో కొత్త కారును ఇండియాలో లాంచ్ చేసేందుకు రెడీ అయింది. మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా బడ్జెట్ ఫ్రెండ్లీ కారును తెస్తోంది. ఈ నెలలో దీనిని మార్కెట్లోకి తెచ్చేందుకు ముహూర్తం ఫిక్స్ చేసుకుంది. ఈ కార్ ఫీచర్లు ఇవే.. కుటుంబ అవసరాల నిమిత్తం మధ్య తరగతి ప్రజలకు కారు కొనాలనే కోరిక ఉంటుంది. కానీ కారు అంటేనే లక్షల ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. మధ్యతరగతి ప్రజల దగ్గర అంత డబ్బులు ఉండవు. దీంతో కారు ఎందుకులే అని వెనకడుగు వేస్తూ ఉంటారు. అయితే మధ్య తరగతి ప్రజల కోసం ఆటోమొబైల్ కంపెనీలు బడ్జెట్ కార్లను తీసుకొస్తున్నాయి. ఎవరైనా కొనగలిగేలా రూ.5 లక్షల కంటే తక్కువ ధరలో కార్లను లాంచ్ చేస్తున్నాయి. బడ్జెట్ ధరలో వచ్చే ఇలాంటి కార్లకు మార్కెట్లో ఎక్కువ డిమాండ్ ఉంటుంది. అందులో భాగంగా ప్రముఖ జపనీస్ ఆటోమొబైల్ తయారీ సంస్థ నిస్సాన్ త్వరలో భారత్‌లో బడ్జెట్ ఫ్రెండ్లీ మోడల్ కారును లాంచ్ చేయనుంది. వీటి వివరాలు తెలుసుకుందాం.

**కాంపాక్ట్**

నిస్సాన్ కాంపాక్ట్ ఎంపీవీ కారును ఇండియాలో లాంచ్ చేసేందుకు సిద్ధమైంది. డిసెంబర్ 18న ఈ కారును విడుదల చేసేందుకు ముహూర్తం ఖరారు చేసింది. 7-సీటర్ సామర్థ్యంతో వస్తున్న ఈ కారు ఎంపీవీ రెనాల్ట్ ట్రైబర్ ప్లాట్‌ఫారమ్‌పై అభివృద్ధి చేశారు. దీంతో పాటు ఇందులో అనేక అత్యాధునిక ఫీచర్లను జోడించారు.

**ఫీచర్లు ఇవే**

మాడ్యులర్ 3-వరుసల సీటింగ్ లేఅవుట్
వైర్‌లెస్ ఛార్జింగ్ ప్యాడ్, కూల్డ్ సెంటర్ స్టోరేజ్, స్లైడింగ్/రిక్లైనింగ్ సీట్లు
7-అంగుళాల %ఖీ% ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్
ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే ఫీచర్లతో 8-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్
72 పవర్
3 సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్
5 స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎమ్‌టీ గేర్‌బాక్స్‌తో ఇంజిన్
ఫంక్షనల్ రూఫ్ రెయిల్స్
కొత్త డిజైన్ అల్లాయ్ వీల్స్
ఫ్రంట్ బంపర్‌లో %జ% ఆకారపు యాక్సెంట్

**ధర వివరాలు**

ఈ కారు ఎక్స్‌షోరూమ్ ధర రూ.5.76 లక్షలుగా ఉండే అవకాశముంది. గతంలో 7 సీటర్ సామర్థ్యం గల రెనాల్ట్ ట్రైబర్ కారును నిస్సాన్ తీసుకొచ్చింది. దాని ధర తరహాలోనే ఈ కొత్త కారు ఉంటుందని చెబుతున్నారు.

## ఇంట్లో డబ్బులు దాచుకునేవారికి షాకింగ్ న్యూస్.. భారీగా ఫైన్..! ఐటీ శాఖ కొత్త రూల్స్..

మీరు ఇంట్లో డబ్బులు దాచుకుంటున్నారా..? ఎంత దాచుకున్నా ఏం కాదులే అని భావిస్తున్నారా..? ఐటీ శాఖ తీసుకొస్తున్న రూల్స్ మీపై ప్రభావం చూపవచ్చు. మీరు దాచుకున్న డబ్బులకు ఆధారాలు చూపించకపోతే భారీగా జరిమానా కట్టాల్సి వచ్చే అవకాశముంది. ఎలా అంటే.. బ్లాక్ మనీ, అక్రమ నగదును అరికట్టేందుకు ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ కఠిన నిబంధనలు అమల్లోకి తీసుకురానుంది. నగదు లావాదేవీలపై మరింత నిఘా పెంచనుంది. అక్రమ నగదు పట్టుబడితే భారీగా జరిమానాలు వేసేందుకు సిద్ధమవుతోంది. నగదు బదిలీ, విత్ డ్రాలపై కొన్ని పరిమితులు విధించనుంది. ఈ పరిమితులకు మించి మీరు నగదు లావాదేవీలు జరిపితే ఆటోమేటిక్‌గా ఆదాయపు పన్ను శాఖ కనుసన్నల్లోకి వెళతారు. ఆదాయానికి మించి మీరు లావాదేవీలు జరిపినట్లు నిరూపితమైతే భారీ మొత్తంలో జరిమానా కట్టాల్సి వస్తుంది. త్వరలోనే కొత్త రూల్స్‌ను తీసుకొచ్చే ప్రయత్నాల్లో ఆదాయపు పన్ను శాఖ నిమగ్నమైంది.

**ఇంట్లో డబ్బులు దాచుకుంటున్నారా..?**

ఇంట్లో మీరు పెద్ద మొత్తంలో డబ్బులు దాచుకుంటున్నారా..? మీకు ఆ డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయనే ఆధారాలు మీ దగ్గర ఉంచుకోవాలి. ఐటీ అధికారులు సోదాలు నిర్వహించినప్పుడు సరైన ఆధారాలు చూపించకపోతే 84 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. చాలామంది ఇంట్లో లక్షలకు లక్షలు డబ్బులు దాచుకుంటూ ఉంటారు. అవి ఎలా వచ్చాయనే ఆధారాలు దాచిపెట్టుకోవాలి. ఇక ప్రాపర్టీ అమ్మినప్పుడు రూ.20 వేల కంటే ఎక్కువ నగదు పొందితే 100 శాతం జరిమానా పడుతుంది. ఇక ఏదైనా వ్యక్తి నుంచి రోజుకు రూ.2 లక్షల కంటే ఎక్కువ నగదు తీసుకున్నా 100 శాతం ఫైన్ పడే అవకాశం ఉంటుంది.



**రూ.10 లక్షల కంటే ఎక్కువ తీసుకుంటే..?**

మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు విత్ డ్రా చేస్తే బ్యాంకుల ద్వారా మీ డీటైల్స్ ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు చేరుతాయి. దీంతో ఐటీ శాఖ మీ అకౌంట్‌పై నిఘా ఉంచుతుంది. ఇక ఒకే ఏడాదిలో రూ.10 లక్షల కంటే ఎక్కువ విత్ డ్రా చేస్తే టీడీఎస్ పే చేయాలి. ఇక తరచుగా బ్యాంకు నుంచి పెద్ద మొత్తంలో లావాదేవీలు చేస్తున్నా బ్యాంకులు మీ వివరాలు ఐటీ శాఖకు అందజేస్తాయి.

**కొత్త రూల్స్ ఎందుకు..?**

ముఖ్యంగా బ్లాక్ మనీని అడ్డుకోవడం ఐటీ శాఖ ప్రధాన ఉద్దేశం. కొంతమంది నగదు రూపంలో బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చుకుంటున్నారు. దీనిని అరికట్టడానికి ఈ నిర్ణయాలు ఉపయోగపడతాయని ఐటీ శాఖ చెబుతోంది. ఇక ఈ కఠిన నిర్ణయాల వల్ల నగదు లావాదేవీల్లో పారదర్శకత వస్తుందని చెబుతోంది.

# మీకు శాలరీ అకౌంట్ ఉందా..?

# ఈ బెనిఫిట్స్ తెలిస్తే అస్సలు వదులుకోరు




బ్యాంకులు వివిధ రకాల బ్యాంక్ అకౌంట్లు అందజేస్తూ ఉంటాయి. సేవింగ్, కరెంట్ అకౌంట్ల గురించి మనందరికీ తెలిసిందే. ఇక శాలరీ అకౌంట్ గురించి కూడా మీరు వినే ఉంటారు. ఈ శాలరీ అకౌంట్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం. సేవింగ్స్ అకౌంట్స్ గురించి అందరికీ తెలిసే ఉంటుంది. ఇది ఎవరైనా తీసుకోవచ్చు. సేవింగ్స్ అకౌంట్‌లో మనం పొదుపు చేసుకునే డబ్బులపై వార్షిక వడ్డీ చాలా తక్కువగా ఉంటుంది. ఎక్కువమందికి సేవింగ్స్ అకౌంట్ అనేది ఉంటుంది. ఇక కరెంట్ అకౌంట్ కూడా చాలామందికి ఐడియా ఉంటుంది. సేవింగ్స్ అకౌంట్‌లో డిపాజిట్, విత్ డ్రాలపై లిమిట్స్ ఉంటాయి. అదే కరెంట్ అకౌంట్‌లో ఎలాంటి లిమిట్స్ ఉండవు. వ్యాపారస్తులు. కంపెనీలు కరెంట్ అకౌంట్లు తీసుకుంటూ ఉంటాయి. ఇక శాలరీ అకౌంట్ గురించి మీ అందరికీ ఐడియా ఉండే ఉంటుంది. కొత్త ఉద్యోగంలో చేరినప్పుడు కంపెనీలు తమ ఉద్యోగులకు బ్యాంకులచే శాలరీ అకౌంట్ మంజూరు చేయిస్తాయి. ఈ అకౌంట్‌లోనే ఉద్యోగులకు జీతాలు జమ చేస్తాయి. ఈ శాలరీ అకౌంట్ ఉన్న ఖాతాదారులకు అనేక ప్రయోజనలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**ఉచిత సేవలు**

సేవింగ్స్ అకౌంట్ ఉన్నవారు తమ ఖాతాలో మినిమం అమౌంట్ మెయింటైన్ చేయాల్సి ఉంటుంది. లేకపోతే బ్యాంకులు ఛార్జీలు విధిస్తాయి. అదే శాలరీ అకౌంట్ ఉన్నవారు తమ అకౌంట్ జీరో బ్యాలెన్స్ మెయింటైన్ చేసినా ఎలాంటి జరిమానాలు పడవు. ఇక ఈ అకౌంట్ ఉన్నవారికి ఓవర్ డ్రాఫ్ట్ ఫెసిలిటీ కూడా బ్యాంకులు కల్పిస్తున్నాయి. మీకు అత్యవసరంగా డబ్బులు అవసరమైనప్పుడు ఓవర్ డ్రాఫ్ట్ ద్వారా డబ్బులు తీసుకోవచ్చు.

**లోన్లపై తక్కువ వడ్డీ**

ఇక శాలరీ అకౌంట్లపై తక్కువ వడ్డీకే బ్యాంకులు లోన్లు మంజూరు చేస్తాయి. హెూమ్ లోన్స్, పర్సనల్ లోన్లను తక్కువ వడ్డీకే అందిస్తాయి. ఇక ఎలాంటి వార్షిక ఫీజులు లేకుండా శాలరీ అకౌంట్ ఉన్నవారికి ఉచిత క్రెడిట్ కార్డులను బ్యాంకులు ఆఫర్ చేస్తాయి. ఇక ఆన్‌లైన్ లావాదేవీలు, డైనింగ్‌పై రివార్డ్ పాయింట్లు, క్యాష్ బ్యాక్స్, డిస్కౌంట్లు కూడా ఎక్కువగా అందిస్తాయి.

**ఉచిత లావాదేవీలు**

శాలరీ అకౌంట్ ఉన్నవారు ఉచితంగా డిజిటల్ లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. నెఫ్ట్, ఆర్టీజీఎస్, ఐఎంపీఎస్ ట్రాన్సాక్షన్లపై ఎలాంటి ఛార్జీలు ఉండవు. ఇక ఏటీఎం లావాదేవీలపై కూడా ఎలాంటి ఛార్జీలు ఉండవు. ఇక ఈ అకౌంట్ ఉన్నవారికి యాక్సిడెంట్ డెత్, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి సదుపాయాలు బ్యాంకులు కల్పిస్తున్నాయి. మీరు సేవింగ్స్ అకౌంట్‌ను శాలరీ అకౌంట్‌గా మార్చుకోవచ్చు. మీరు కొత్తగా ఉద్యోగంలో చేరినప్పుడు మీ సేవింగ్స్ అకౌంట్‌లో శాలరీ పడేలా చేసుకోవాలి. కొద్ది రోజులు తర్వాత మీ బ్యాంక్ ఆన్లైన్ వెబ్‌సైట్ లేదా యాప్‌లోకి వెళ్లి శాలరీ అకౌంట్‌గా మార్చుకోవచ్చు.

## గుడ్‌న్యూస్.. కేవలం రూ.300లకే గ్యాస్ సిలిండర్.. ఆ ప్రభుత్వం సంచలన నిర్ణయం!



గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని తక్కువ ఆదాయ వర్గాల ప్రజలు రోజువారీ వంట కోసం సబ్సిడీ సిలిండర్లపై ఆధారపడటం వల్ల ఈ ప్రకటన వారికి ఉపశమనం కలిగించే అవకాశం ఉంది. ప్రభుత్వం ఇంకా విడుదల తేదీని ప్రకటించనప్పటికీ, దీనిని సజావుగా అమలు చేయడానికి.. ద్రవ్యోల్బణం కారణంగా ఈ రాష్ట్రం తన రాష్ట్ర ప్రజలకు శుభవార్త అందించింది. కేవలం రూ.300 గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ డిసెంబర్ 2న ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే దీనిపై మరిన్ని విధివిధానాలు రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రయోజనాన్ని త్వరగా అందించేందుకు కసరత్తు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. ఈ నిర్ణయంతో పేద ప్రజలకు పెద్ద ఉపశమనం కలుగనుంది. రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు సిలిండర్‌కు రూ.300 చొప్పున వంట గ్యాస్ త్వరలో అందిస్తామని అన్నారు. అలాగే ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (%ూవీఖ్%) కింద లబ్ధిదారులకు సిలిండర్లపై రూ.250 సబ్సిడీని అందిస్తామన్నారు. తక్కువ ఆదాయ కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ప్రారంభించిన ఈ చొరవలో ఒరునోడోయ్ పథకం, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద లబ్ధిదారులకు ఎల్‌పిజి సిలిండర్లపై ఈ సబ్సిడీ అందించనున్నట్లు తెలిపారు.

**త్వరలో, సిలిండర్లపై రూ.250 సబ్సిడీ లభిస్తుంది.**

రూ. 300 కు వంట గ్యాస్ అస్సాంలోని లక్షలాది కుటుంబాలకు కల మాత్రమే కాదు, త్వరలో అది సాకారం కానుందని సీఎం శర్మ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. అస్సాంలోని ఒరునోడోయ్ కుటుంబాలు ప్రధాన మంత్రి ఉజ్వల లబ్ధిదారులు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నుండి వారి %ూ్రా+% సిలిండర్లపై రూ. 250 సబ్సిడీని కూడా పొందుతారని, ఇది వారి కుటుంబ సభ్యుల జీవితాలను సులభతరం చేస్తుందని అన్నారు.

**ఈ ప్లాన్ వల్ల మీరు ఎలా ప్రయోజనం పొందుతారు?**

అధికారిక వర్గాల సమాచారం ప్రకారం.. సబ్సిడీ నేరుగా లబ్ధిదారులకు అందిస్తారు. ఇది %ూవీఖ్% కింద కేంద్ర ప్రభుత్వం నుండి ప్రస్తుతం అందుతున్న సహాయాన్ని మరింత పెంచుతుంది. ఈ చర్య ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలలోని పెద్ద విభాగానికి, ముఖ్యంగా ఒరునోడోయ్, రెండింటిలోనూ లబ్ధిదారుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్న మహిళలకు ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు. అస్సాంలోని ప్రధాన సంక్షేమ కార్యక్రమాలలో ఒకటైన ఒరునోడోయ్ పథకం. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రతి నెలా అవసరమైన ఖర్చులను తీర్చడానికి నగదు సహాయం అందిస్తుంది. ఈ పథకంలో %ూ్రా+% సబ్సిడీని చేర్చడం ద్వారా, పెరుగుతున్న గృహ ఖర్చులను మరింత తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని తక్కువ ఆదాయ వర్గాల ప్రజలు రోజువారీ వంట కోసం సబ్సిడీ సిలిండర్లపై ఆధారపడటం వల్ల ఈ ప్రకటన వారికి ఉపశమనం కలిగించే అవకాశం ఉంది. ప్రభుత్వం ఇంకా విడుదల తేదీని ప్రకటించనప్పటికీ, దీనిని సజావుగా అమలు చేయడానికి విధివిధానాలను ఖరారు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. %ూ్రా+% పంపిణీదారులకు సబ్సిడీ వ్యవస్థ గురించి పూర్తి సమాచారం అందిస్తామని, అలాగే సాంఘిక సంక్షేమ శాఖ, ఆహార, పౌర సరఫరాల శాఖ లబ్ధిదారులను గుర్తించడంలో, సబ్సిడీని పంపిణీ చేయడంలో కలిసి పనిచేస్తాయని భావిస్తున్నారు. ఈ చొరవతో స్థానిక స్థాయిలో సబ్సిడీని పెంచడం ద్వారా గ్యాస్ ధరలలో హెచ్చుతగ్గుల నుండి ప్రజలను రక్షించడానికి ప్రయత్నిస్తున్న రాష్ట్రాల జాబితాలో అస్సాం చేరింది.

# మీరు UPI వాడుతున్నారా? ఇలా చేశారంటే మీ పని అంతే..




మీరు యూపీఐ వాడుతున్నారా? అయితే ఈ విషయాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇలా చేశారంటే మీరు దారుణంగా మోసపోతారు. సైబర్ నేరగాళ్లు క్షణాల్లోనే మీ బ్యాంకు అకౌంట్‌ను ఖాళీ చేసేస్తారు. అందుకే యూపీఐ మోసం జరుగకుండా ఉండాలంటే ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అని టెక్ నిపుణులు సూచిస్తున్నారు.. ఇప్పుడు దేశంలో గతంలో ఎన్నడూ లేనంతగా మోసం జరుగుతోంది. మోసగాళ్ళు చాలా మంది ఖాతాల నుండి లక్షల రూపాయలు దొంగిలిస్తున్నారు. మీరు ప్రమాదాన్ని తగ్గించుకోవాలనుకుంటే మీ %ఖూ×% ఖాతాను మీ పొదుపు ఖాతా నుండి వేరు చేయండి. అంటే %ఖూ×% లింక్ చేయబడిన ఖాతాలో పరిమిత బ్యాలెన్స్ మాత్రమే ఉంచండి. చాలా బ్యాంకులు యాప్‌లో లావాదేవీ పరిమితులను నిర్ణయించే అవకాశాన్ని అందిస్తున్నాయి. ఇది సెట్ చేసిన తర్వాత మోసం జరిగినప్పుడు నష్టాలు తగ్గుతాయి. అలాగే డబ్బు సురక్షితంగా ఉంటుంది. అతిపెద్ద బలం దాని వేగం. కానీ ఇక్కడే ప్రజలు తప్పులు చేస్తారు. డబ్బు పంపే ముందు పేరును ఒకటికి రెండుసార్లు తనిఖీ చేయడం అలవాటు చేసుకోండి. %ఙ=% కోడ్‌ను స్కాన్ చేస్తున్నప్పుడు స్క్రీన్‌పై కనిపించే సందేశాన్ని చదవండి. మోసగాళ్ళు ఎల్లప్పుడూ త్వరగా చర్య తీసుకోవాలని కోరుకుంటారు. అందుకే మీరు తక్షణ చర్య తీసుకోవాలని ఒత్తిడి చేసే సందేశాన్ని అందుకుంటే దానిని జాగ్రత్తగా పరిశీలించండి. వెంటనే చెల్లించవద్దు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా వృద్ధ తల్లిదండ్రులు డిజిటల్ మోసాలకు సులభంగా గురవుతారు. వారికి తక్కువ లావాదేవీ పరిమితులను నిర్ణయించండి. వాటిని ధృవీకరించకుండా ఎటువంటి చెల్లింపు అభ్యర్థనలు చేయవద్దని చెప్పండి. యాప్‌లో ఉపయోగించని బ్యాంకింగ్ ఫీచర్‌లను నిలిపివేయడం ద్వారా కూడా మీరు ప్రమాదాన్ని తగ్గించవచ్చు. విశ్వసనీయ వ్యక్తులకు కూడా మీ %ఖూ×% పిన్ ఇవ్వకండి. కొన్నిసార్లు ప్రజలు తమ ఫోన్‌లను దుకాణాలు, కేఫ్‌లు లేదా ఏదైనా బహిరంగ ప్రదేశానికి మరమ్మతు చేయడానికి ఇచ్చేటప్పుడు నష్టపోయే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ఒకసారి పిన్ లీక్ అయిన తర్వాత మొత్తం బ్యాంక్ ఖాతా ఖాళీ కావడానికి ఎక్కువ సమయం పట్టదు. కొన్ని సెకన్లలోనే మీ ఖాతా నుంచి డబ్బులు మాయం అవుతాయి. అందుకే జాగ్రత్తగా ఉండటం మంచిదంటున్నారు. ఏదైనా యాప్ లేదా వెబ్‌సైట్‌లో మీ పిన్‌ను నమోదు చేసేటప్పుడు మీ చుట్టూ ఉన్న భద్రత గురించి జాగ్రత్తగా ఉండండి. ఏదైనా అనుమానాస్పద లింక్‌పై క్లిక్ చేయడం వల్ల మాల్వేర్ ఇన్‌స్టాల్ కావచ్చు. ఇది మీ ఆర్థిక డేటా మొత్తాన్ని దొంగిలించవచ్చు. అందుకే ఏదైనా లింక్‌పై క్లిక్ చేసే ముందు మూలాన్ని ధృవీకరించండి.



# రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు!

సంక్రాంతికి దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. సాధారణంగా హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు (విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, విజయవాడ) అలాగే ప్రయాణికులకు.. సంక్రాంతికి దక్షిణ మధ్య రైల్వే (%ూజ=%) ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. సాధారణంగా హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు (విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, విజయవాడ) ఈ రైళ్లు ఉంటాయి. అయితే వీటి షెడ్యూల్స్, బుకింగ్స్ పండుగకు దగ్గరలో (జనవరి మొదటి వారంలో) ప్రకటిస్తుంటుంది. ఈ ప్రత్యేక రైళ్లు గుడివాడ, విజయవాడ, ఖమ్మం, డోర్నకల్‌లో ఆగుతాయి. అలాగే మహబూబాబాద్, వరంగల్, జమ్మికుంట, పెద్దపల్లి, కరీంనగర్, లింగంపేట్ జగిత్యాల్, మోర్తాడ్, ఆర్మూర్, నిజామాబాద్, బాసర్, ధర్మాబాద్, ముదే?డ్, నాందేడ్, పూర్ణ, పర్భాని, మాన్వత్ రోడ్, పార్టూర్, జాల్నా, సి సంభాజీనగర్, లాసూర్, రోటేగావ్, నాగర్‌సోల్, మన్మాడ్, భుసావల్, ఖాండ్వా, ఇటార్సి, భోపాల్, ఉజ్జయిని తదితర స్టేషన్‌లలో స్టాప్‌లు ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.

పొడిగించిన ప్రత్యేక రైళ్ల తేదీలు:

రైలు నంబర్ 07041 సికింద్రాబాద్- అనకాపల్లి %-% 2026 జనవరి ఆదివారాల్లో అంటే 4వ తేదీ, 11,18 తేదీల్లో ఈ ప్రత్యేక రైలును నడపనున్నారు.

రైలు నంబర్ 07042 అనకాపల్లి- సికింద్రాబాద్- సోమవారాలు జనవరి 5,12,19 తేదీల్లో నడుస్తుంది.

# చలికాలంలో ఈ ఫ్రూట్ తింటున్నారా.? అయితే ఇవి తెలుసుకోండి




ప్రస్తుతం చలికాలం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. రోజు రోజుకు ఉషో?గ్రతలు తగ్గిపోవడంతో చలి తీవ్రత విపరీతంగా పెరుగుతోంది. అయితే ఈ నేపథ్యంలో చలికాలంలో స్టార్ ఫ్రూట్ తింటే మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. స్టార్ ఫ్రూట్ ఏ వయసు వారు తిన్నా కూడా ఆరోగ్యానికి మేలు జరుగుతుందని వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా శరీరంలో రోగ నిరోధక శక్తిని ఈ స్టార్ ఫ్రూట్ పెంచుతుందని స్పష్టం చేస్తున్నారు. విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల తెల్ల రక్త కణాల ఉత్పత్తి పెరిగి, రోగ నిరోధక శక్తి పెరుగుతుందట. పొటాషియం, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఈ స్టార్ ఫ్రూట్ ద్వారా శరీరానికి లభిస్తాయని అంటున్నారు. తద్వారా గుండెపోట్లు, గుండెకు సంబంధించిన వ్యాధులు కూడా రాకుండా ఉంటాయట. జీర? క్రియ మెరుగుదలకు స్టార్ ఫ్రూట్ ఉపయోగపడుతుందట. ఈ స్టార్ ఫ్రూట్ తినడం వల్ల గ్యాస్, మలబద్ధకం, ఇలాంటి సమస్యలు తొలగిపోతాయని అంటున్నారు వైద్యులు. తిన్న ఆహారం వెంటనే జీర?ం అవుతుందట. బరువు తగ్గటానికి కూడా స్టార్ ఫ్రూట్ ఉపయోగపడుతుందని స్పష్టం చేస్తున్నారు. ఇది తింటే, తొందరగానే కడుపు నిండుతుందట. దానివల్ల మనం ఎక్కువ ఆహారం తీసుకోకుండా ఉండి బరువు తగ్గిపోతామట. ఇక మూత్రపిండాల సమస్యలు, కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవాళ్లు స్టార్ ఫ్రూట్ తినకూడదని వైద్యులు సూచిస్తున్నారు. అలాంటి వాళ్ళు తింటే మూత్రపిండాలపై ఎఫెక్ట్ చూపిస్తుందట. కాలి కడుపుతో అస్సలు తినకూడదని సూచనలు చేస్తున్నారు వైద్యులు. అలా చేస్తే మెదడుపై ప్రభావం ఉంటుందట. ఇక తొక్క తీయాల్సిన అవసరం లేదని, బాగా కడిగి ముక్కలుగా కట్ చేసుకుని తినవచ్చు అని చెబుతున్నారు.

# ప్రెగ్నెన్సీలో చేపలు తింటే తెలివైన పిల్లలు పుడతారా?



గర్భధారణ సమయంలో చేపలు తింటే తెలివైన పిల్లలు పుడతారని పెద్దలు చెబుతుంటారు. అధ్యయనాలు సైతం ఇది నిజమే అంటున్నాయి. చేపలు తినడంవల్ల మేధస్సు, కాగ్నిటివ్ డెవలప్మెంట్ మెరుగు పడుతుందని పేర్కొంటున్నాయి. డానిష్ నేషన్ బర్త్ కోహోర్ట్ అధ్యయనం(1997-2002)లో భాగంగా 25,446 పిల్లలపై చేసిన పరిశోధనలోనూ ఇది వెల్లడైంది. అధ్యయనం నిర్వహించిన పరిశోధకుల ప్రకారం.. రోజుకు సగటున 60 గ్రాముల చేపలను ఆహారంగా తీసుకున్న గర్భిణులకు జన్మించిన పిల్లలు సాధారణకంటే ఎక్కువస్థాయిలో, వేగంగా కాళ్లు చేతులు కదిలించడం, తలను పట్టుకోవడం వంటి మోటార్ స్కిల్స్‌ను, అలాగే శబ్దాలకు వెంటనే స్పందించడం, పదాలు ఉపయోగించడం వంటి కాగ్నిటివ్ స్కిల్స్‌ను ప్రదర్శించారు. అయితే చేపలు తిననివారితో లేదా తక్కువ చేపలు తిన్నగర్భిణులతో పోలిస్తే ఈ నైపుణ్యాలు 25-30% మెరుగైన స్కోర్లు సాధించాయి. జపాన్ ఎన్విరాన్‌మెంట్ అండ్ చిల్డ్రన్స్ స్టడీ లో భాగంగా 2024లో 91,909 మదర్-చైల్డ్ జంటల పై చేసిన అధ్యయనంలో కూడా అధిక చేపలు తిన్న తల్లులకు పుట్టిన పిల్లలు 3 సంవత్సరాల వయసులో ఫైన్ మోటర్, ప్రాబ్లమ్-సాల్వింగ్, అలాగే పర్సనల్-సోషల్ స్కిల్స్ మెరుగుదల అధికంగా నమోదైంది. పైగా న్యూరోడెవలప్‌మెంటల్ డిలేస్ చాలా తక్కువగా ఉన్నాయి. ఇందంతా ఎందుకు జరుగుతుందంటే చేపల్లోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అయోడిన్ అండ్ హై-క్వాలిటీ ప్రోటీన్ వంటివి గర్భంలోని పిండం, అలాగే మెదడు అభివ ృద్ధికి సహాయపడతాయి, బ్రెయిన్ ఫంక్షన్, మెమరీ అండ్ లెర్నింగ్‌ను బలపరుస్తాయి అంటున్నారు పరిశోధకులు. అయితే కేవలం చేపలు తినడం ఒక్కటే ఇక్కడ ప్రాధాన్యత కాదని, చేపల్లోని పోషకాలు అందుకు సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. గర్భధారణ సమయంలో పోషకాహారంతోపాటు జన్యువులు, పర్యావరణం, తల్లి ఆరోగ్యం వంటి అనేక ఫ్యాక్టర్లు కూడా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యాన్ని, తెలివితేటలను ప్రభావితం చేస్తాయని చెబుతున్నారు.

# మీ గుండె ఆరోగ్యంగా ఉండాలా? - వీటి జోలికి పోవద్దట!

- ధమనుల్లో పూడికలు ఏర్పడటానికి పలు ఆహారాలూ కారణమే! - జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలని సూచన



ప్రస్తుతం చిన్నా పెద్దా తేడా లేకుండా ఎంతో మందిని కబళిస్తున్న అతిపెద్ద సమస్య గుండెపోటు. ఈ ప్రాణాంతక సమస్య నుంచి బయటపడేందుకు అందరూ.. హైబీపీ, డయాబెటిస్, ఒబెసిటీ, అధిక కొలెస్ట్రాల్ చెక్ చేసుకుంటున్నారు. ఇంకా కుటుంబంలో ఎవరికైనా గుండెజబ్బు ఉందా? అనేది చూస్తున్నారు. ఇందులో సమస్య లేకపోతే అంతా బాగుందని, గుండె బలంగానే ఉందని అనుకుంటూ ఉంటారు. కానీ, ఇది నిజం కాదంటున్నారు నిపుణులు. ధమనులలో ఏర్పడే అడ్డంకుల కారణంగా కూడా గుండెపోటు, స్ట్రోక్? వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో ధమనుల్లో ఫలకం ఏర్పడటానికి, గుండెపోటు ప్రమాదాన్ని పెంచడానికి అవకాశం ఉన్న ఆహార పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!దపొగాకు వాడకం, అధిక ఉప్పు, శారీరక శ్రమ లేకపోవడం, ఊబకాయం, మద్యం సేవించడం అన్నింటి కంటే ముఖ్యంగా, అనారోగ్యకరమైన ఆహారం వంటి అంశాలు ధమనులలో ఫలకం(అథెరోస్క్లెరోసిస్) పేరుకుపోవడాన్ని వేగవంతం చేస్తాయని అధ్యయనం పేర్కొంది. ధమనుల్లో పూడికలు : గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులే కీలకం. ఇవి గుండె కండరానికి రక్తాన్ని చేరవేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ ధమనుల్లో పూడికలు ఏర్పడితే రక్తం సరిగా సరఫరా కాదంటున్నారు. సాధారణంగా కొవ్వు, కొలెస్ట్రాల్ పోగుపడి పూడికలుగా మారుతుంటాయని, వీటి మూలంగా రక్తం అందని గుండె భాగం ఆక్సిజన్ కొరవడి, చచ్చుబడటం మొదలవుతుందని పేర్కొంటున్నారు. ఫలితంగా, గుండెపోటు, స్ట్రోక్ లాంటివి వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. డీప్ ఫ్రై ఫుడ్స్ : పకోడీలు, సమోసాలు, ఫ్రైడ్ చికెన్ వంటివి తినడానికి రుచికరంగా ఉంటాయి. కానీ, ఇవి మరగకాగిన నూనెలో చేయడం వల్ల, నూనె ఆక్సిడైజ్ చెంది ట్రాన్స్?ఫ్యాట్స్?ని ఉత్పత్తి చేస్తుందంటున్నారు నిపుణులు. అంతేకాకుండా, శరీరంలో చెడు కొలెస్ట్రాల్?ను పెంచడంతోపాటు వాపును ప్రేరేపిస్తాయని చెబుతున్నారు. ఈ క్రమంలో తరచూ డీప్ ఫ్రై ఫుడ్స్ ఎక్కువగా తినడం వల్ల ధమనుల్లో ప్లేక్ ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు. ప్రాసెస్ చేసిన మాంసం : సాసేజ్?లు, బేకన్, సలామీలలో శాచ్యురేటెడ్ ఫ్యాట్, సోడియం, నైట్రేట్లు, ఇతర ప్రిజర్వేటివ్?లు ఉంటాయంటున్నారు నిపుణులు. ఇవి ధమనుల గోడలపై పేరుకుపోయి అడ్డంకులకు దారితీస్తాయని చెబుతున్నారు. అలాగే, రక్తనాళాల వాపు, పనితీరును ప్రభావితం చేస్తాయని పేర్కొంటున్నారు. ఫలితంగా, గుండెజబ్బు సమస్యలకీ కారణమవుతుందని తెలియజేస్తున్నారు. బ్రెడ్, పేస్ట్రీలు, స్వీట్లు, చక్కెర పానీయాలు రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతాయంటున్నారు నిపుణులు. ఇది ట్రైగ్లిజరైడ్స్‌ను పెంచడంతోపాటు ధమనుల చుట్టూ కొవ్వు పేరుకుపోవడాన్ని ప్రోత్సహిస్తుందని పేర్కొంటున్నారు. దీర్ఘకాలంలో డయాబెటిస్? కారణమవుతుందని తెలియస్తున్నారు. డయాబెటిస్ - ధమని గోడలను దెబ్బతీస్తుందని అధ్యయనం పేర్కొంది. ఫలితంగా, గుండె జబ్బుల ప్రమాదం పెంచుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చిప్స్, నమ్కీన్‌లు, బిస్కెట్లు, బేక్ చేసిన జంక్ ఫుడ్‌లలో తరచుగా హైడ్రోజనేటెడ్ నూనెలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ట్రాన్స్ ఫ్యాట్స్, చెడు కొలెస్ట్రాల్?ను పెంచడమే కాకుండా మంచి కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గిస్తాయంటున్నారు. దీనివల్ల రక్తనాళాలు వేగవంతంగా సన్నబడతాయని పేర్కొంటున్నారు. అధిక ఉప్పు ఉన్న ఆహారాలు : ఇన్‌స్టంట్ నూడుల్స్, ప్యాకేజ్ చేసిన సూప్‌లు, ఊరగాయలు, చిప్స్, రెస్టారెంట్ భోజనాలలో తరచుగా సోడియం ఎక్కువగా ఉంటుందంటున్నారు నిపుణులు. అధిక ఉప్పు తీసుకోవడం వల్ల బీపీ పెరుగుతుందని చెబుతున్నారు. అలాగే, ధమని గోడలు దెబ్బతీయడంతోపాటు ఫలకం పేరుకుతుందని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సోడియం తగ్గించాలని కార్డియాలజిస్టులు పదేపదే సలహా ఇస్తున్నారు. అధిక ఉప్పు ఆహారం అధిక రక్తపోటుతో దగ్గరి సంబంధం కలిగి ఉంటుంది. ఇది అథెరోస్క్లెరోసిస్‌కు ఒక ముఖ్యమైన కారణమని అధ్యయనం పేర్కొంది. కృత్రిమంగా తీపి చేసిన పానీయాలు : ఎనర్జీ డ్రింక్స్ గుండె వేగాన్ని, రక్తపోటును పెంచుతాయని నిపుణులు చెబుతున్నారు. తద్వారా హృదయనాళ వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుందంటున్నారు. వీటిని తరచుగా సేవించడం వల్ల దీర్ఘకాలంలో గుండె సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు.

# గురక పెడుతున్నారా? - ఇది చిన్న సమస్య కాదంటున్న నిపుణులు!

- ఆరోగ్యానికి ముప్పు కలిగే అవకాశం - ఈ జాగ్రత్తలు పాటించాలని సూచన!



'గురక పెట్టి నిద్రపోతున్నాడు, ఎంత అదృష్టవంతుడో' అంటుంటారు చాలామంది. ఎందుకంటే.. గురకను గాఢనిద్రకు సూచనగా భావిస్తారు. డీప్? స్లీప్?లో ఉన్నప్పుడు లైట్?గా గురకపెట్టే మాట నిజమే కానీ.. గురకలన్నీ మంచి నిద్రకు సూచిక కాదంటున్నారు నిపుణులు. ఇది "స్లీప్ అప్నియా" వల్ల వచ్చే గురక కావచ్చంటున్నారు! మరి, దీని ద్వారా ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం! మాములు గురక : నిద్ర పోతున్నప్పుడు పై శ్వాస కోశ వ్యవస్థలో (ముక్కు నుంచి స్వరపేటిక వరకు) పాక్షికంగా అడ్డంకి తలెత్తినప్పుడు పుట్టుకొచ్చే చప్పుడే గురక. లోపలికి సుడి తిరుగుతూ వచ్చే గాలి ప్రవాహానికి అంగిలి, కొండనాలుక ప్రకంపించటం వల్ల ఇది పుట్టుకొస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇదేమీ ప్రమాదకరమైందని కాదని, పక్కవాళ్లకు మాత్రం ఇబ్బంది కలిగిస్తుందని పేర్కొంటున్నారు. స్లీప్ అప్నియా : ఇది మాత్రం సాధారణమైన విషయం కాదని. ఇదొక తీవ్రమైన పరిస్థితిగా చెబుతున్నారు. దీని వల్ల నిద్రలో శ్వాస చాలాసార్లు ఆగిపోతుందని అధ్యయనం పేర్కొంది. అబ్?స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా : నిద్రిస్తున్న సమయంలో ఎగువ శ్వాస ద్వారాలు మూసుకొనిపోవడం వల్ల కలిగే ఇబ్బందిని అబ్?స్ట్రక్టీవ్ స్లీప్ ఆప్నియా అంటారు. గొంతులోని సున్నితమైన కండరాలు శ్వాసమార్గాన్ని అడ్డుకున్నప్పుడు ఈ పరిస్థితి సంభవిస్తుందంటున్నారు నిపుణులు. తద్వారా నిద్ర మధ్యలోనే శ్వాస హఠాత్తుగా ఆగిపోవడంతో ఆకస్మాత్తుగా మెలకవ వస్తుందని పేర్కొంటున్నారు. ఇలా శ్వాస సరిగా అందకపోవడంతో శరీరంలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గిపోతాయంటున్నారు. ఇది ఒక్కోసారి ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ వ్యాధి ఉన్నవారు నాణ్యమైన నిద్రపోలేరని చెబుతున్నారు. అయితే.. గురక పెట్టే వారందరికీ అబ్?స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా (ఓఎస్?ఏ) ఉన్నట్లు కాదంటున్నారు. ముక్కు రంధ్రాలు మూసుకుపోవడం, లేదంటే వేరే కారణాలతో కొందరిలో గురక వస్తుందంటున్నారు నిపుణులు. దీనివల్ల ఎలాంటి ప్రమాదమూ లేదంటున్నారు. కానీ, ఒక్కోసారి ఒత్తిడి, ఆందోళన వల్ల కూడా గురక వస్తుందని పేర్కొంటున్నారు. ఆస్తమా పేషెంట్స్?కు అలర్ట్ ??- చలికాలంలో ఈ జాగ్రత్తలు సూచిస్తున్న నిపుణులు! గుండెపై ప్రభావం : గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి గురక వస్తే హార్ట్ స్ట్రోక్ వచ్చే అవకాశాలూ ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. అనారోగ్యాలతో సంబంధం లేకుండా హృదయ సంబంధ వ్యాధులకు గురక ఒక ప్రమాద కారకంగా ఉండవచ్చని జర్నల్ ప్రచురించింది. క్యాన్సర్ల ముప్పు : గురక మూలంగా శ్వాస సాఫీగా తీసుకోకపోవటం లేదా మొత్తానికే ఆగటం వల్ల రక్తంలో ఆక్సిజన్ మోతాదులు తగ్గుతాయంటున్నారు నిపుణులు. దీంతో డీఎన్?ఏను దెబ్బతీసే కారకాలు పుట్టుకొస్తాయని చెబుతున్నారు. ఇవి డీఎన్?ఏలో హానికర మార్పులకు కారణమవుతాయని తెలియజేస్తున్నారు. ఫలితంగా క్యాన్సర్ల ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఇలా గురక పరోక్షంగా కొన్ని ఇతర ఆరోగ్య సమస్యలతోపాటు క్యాన్సర్? అభివృద్ధి చెందే ప్రమాదాన్ని పెంచుతుందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఎముకకు శాపం : గురకను తేలికగా తీసుకోవద్దని, ఇది ఎముకలనూ కూడా దెబ్బతీస్తుందని నిపుణులు అంటున్నారు. నిద్రలో ఉన్నట్టుండి కాసేపు శ్వాస ఆగిపోయే మహిళలకు ఎముకలు విరిగే ముప్పు 2 రెట్లు ఎక్కువగా ఉంటుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. స్లీప్ అప్నియా శరీరంలో తక్కువ ఆక్సిజన్ స్థాయిలు, వాపును ప్రేరేపిస్తుందని.. ఇది ఎముక విఛిన్నం, పునరుద్ధరణ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుందని పరిశోధకులు తెలిపారు. ఇది చివరికి ఎముక సాంద్రత స్థాయిలను తగ్గిస్తుందని, ఎముకలు విరిగిపోయే ప్రమాదాన్ని పెంచుతుందని, దంతాలు వదులుగా మారడానికి కూడా కారణమవుతుందని పేర్కొంది. కాబట్టి, గురక వస్తుంటే ఎముకల ఆరోగ్యం గురించి డాక్టర్?తో చర్చించటం మంచిదని సూచిస్తున్నారు. రక్తపోటు : ఆక్సిజన్ స్థాయిలు తగ్గిన ప్రతిసారీ శరీరం ఒత్తిడికి లోనై, రక్తపోటు పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇది అధిక రక్తపోటును మరింత తీవ్రతరం చేస్తుందని లేదా కొత్తగా రక్తపోటు రావడానికి కారణమవుతుందని చెబుతున్నారు. స్లీప్ అప్నియాకు సంబంధించిన గురక ప్రమాదకరమైన పగటిపూట మగతతో పాటు హృదయ సంబంధ సమస్యలు, అధిక రక్తపోటు, మధుమేహం, స్ట్రోక్, నిరాశ వంటి తీవ్రమైన ఆరోగ్య పరిస్థితులతో ముడిపడి ఉంటుందని అధ్యయనం పేర్కొంది. డయాబెటిస్ : స్లీప్ అప్నియా వల్ల కలిగే నిద్రలేమి, ఒత్తిడి హార్మోన్లు శరీరంలో ఇన్సులిన్ నిరోధకతను పెంచుతాయంటున్నారు నిపుణులు. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేదని, దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి మధుమేహం నియంత్రణ కోల్పోతుంది లేదా మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుందని పేర్కొంటున్నారు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఆహారం ఎన్నిసార్లు నమలాలి? - తినేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

- ఏదో ఒకటి తినేస్తామంటే కుదరదంటున్న నిపుణులు - ఏం తింటున్నారో.. ఎలా తింటున్నారో తెలుసుకోవాలని సూచన!



ఏం తినాలో, ఎంత తినాలో, ఎప్పుడు తినాలో తెలియాలంటున్నారు నిపుణులు. ఆహారం ఎలా తినాలో కూడా తెలిస్తేనే ఆరోగ్యంగా ఉంటారట. కానీ.. నూటికి 90 మంది ఆహార సూత్రాల విషయంలో అలసత్వం వహిస్తున్నారని చెబుతున్నారు. అందుకే, భోజనం చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచిస్తున్నారు. ఎక్కడ కూర్చుంటున్నాం? : తినడంలో క్రమశిక్షణ చాలా అవసరం. ప్రస్తుతం చాలా మంది ఫోన్, టీవీ, ల్యాప్?టాప్ చూస్తూ, లేదంటే వేరే పని చేసుకుంటూ తింటున్నారు. ఇలా ఆదరాబాదరగా లాగించడం ఏ మాత్రం మంచిది కాదంటున్నారు. ఆహారాన్ని ప్రశాంతంగా, ఆస్వాదిస్తూ తినాలని చెబుతున్నారు. మన పూర్వీకులు నేల మీద కూర్చొని తినే వాళ్లు. తర్వాత పీట, ఆ తర్వాత డైనింగ్ టేబుల్, ఇప్పుడు నుంచొని తినడానికి అలవాటుపడ్డారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. నేల మీద కూర్చున్నప్పుడు ముద్ద నోట్లో పెట్టుకోవడానికి ముందుకు వంగినప్పుడు.. పొట్టపై కొంత ఒత్తిడిపడి తిన్నది సరిపోయిందా లేదా అనేది శరీరం చెప్పేస్తుందని తెలియజేస్తున్నారు. అలాగే, కింద కూర్చోవడం వల్ల కాళ్లపై ఒత్తిడి పడి పొట్టకు రక్త సరఫరా పెరుగుతుందని, జీర?శక్తి మెరగవుతుందని వివరిస్తున్నారు. దిండ్లు, దుప్పట్లను సరిగా శుభ్రం చేయట్లేదా? - ఈ ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెట్టే అవకాశమట! పొట్టను నింపేయొద్దు! : జీరా?శయాన్ని మూడు భాగాలుగా భావించి రెండు భాగాలే ఆహారం తీసుకోవాలంటున్నారు నిపుణులు. మిగతాది ఖాళీగా ఉంచాలని సూచిస్తున్నారు. చాలామంది భోజనం చేసిన వెంటనే మళ్లీ ఏదో ఒక చిరుతిండి తింటారు. ఇలా చేయడం ఉడుకుతున్న అన్నంలో బియ్యం వేయడం లాంటిదని పేర్కొంటున్నారు. కొందరు అన్నం పూర్తిగా తిన్నాక ఒకేసారి నీళ్లు తాగుతుంటారు. దానికన్నా భోజనం చేసేటప్పుడు కొద్దికొద్దిగా నీళ్లు తాగడం మేలని సూచిస్తున్నారు. భోజనం చేసిన తర్వాత 3-4 గంటల విరామం ఇవ్వాలి. ఆ తర్వాతే మళ్లీ ఏదో ఒకటి తినాలని సలహా ఇస్తున్నారు. రాత్రి భోజనాన్ని వీలైనంత త్వరగా ముగించాలని అంటున్నారు. సమయానికి ఆకలి, దాహం, రుచి లేని తేన్పులు రావటం, మల విసర్జన సాఫీగా కావడం.. ఈ లక్షణాలన్నీ ఆహారం సరిగా జీర?మవుతోందనడానికి సూచనలని చెబుతున్నారు. మనలో ఎక్కువ మంది పెద్ద ప్లేట్?లో అన్నం పెట్టుకుని ఏదో ఓ మూల కొంచెం కూర వేసుకుంటాం. అలాకాకుండా కంచాన్ని నాలుగు భాగాలు చేసుకోవాలి. 50% కూరగాయలు, ఆకుకూరలు, సలాడ్?లు ఉండాలి. మిగతా 25% ప్రొటీన్, 15% కార్బోహైడ్రేట్లు ఉండేలా చూసుకోవాలి. అప్పుడే, దాన్ని హెల్దీ ప్లేట్ అంటారు- వినీత మామిళ్ల, పోషకాహార నిపుణురాలు గుటుక్కుమనించొద్దు : ముద్ద పెట్టుకోగానే చాలామంది గుటుక్కున మింగుతారు. అలా కాకుండా కనీసం 15-20 సార్లు నమిలి మింగాలంటున్నారు నిపుణులు. అలాగని లెక్కపెట్టుకోలేమనుకుంటే, ఆహారం ద్రవరూపంలోకి మారే దాకా నమలాలని చెబుతున్నారు. ఇలా చేస్తే సగం నోట్లోనే జీర?మయ్యి పొట్ట మీద భారం తగ్గుతుందని పేర్కొంటున్నారు. సరిగ్గా నమలకపోవడం వల్ల తిన్నది జీర?ం కావడానికి చాలా సమయం పడుతుందని తెలియజేస్తున్నారు. కచ్చాపచ్చాగా నమిలిన ఆహారం ఎక్కువ సేపు కడుపులో ఉండటంతో పుల్లటి తేన్పులు, గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. చాలా వేగంగా తినడం వల్ల అజీర?ం, గుండెల్లో మంట కూడా వస్తుందని అధ్యయనం పేర్కొంది. వేగంగా తినడం వల్ల గాలి మింగడం జరుగుతుందని, దీనివల్ల ఉబ్బరం, గ్యాస్, అసౌకర్యం కలుగుతాయని పేర్కొంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# జర్నీ చేస్తే వాంతులు, తల తిరుగుతోందా? - ఈ టిప్స్?తో చెక్ పెట్టొచ్చంటున్న నిపుణులు

- వాహన ప్రయాణంలో వాంతుల సమస్యతో ఇబ్బందిపడేవారు ఎందరో! - ఇలా సెట్? చేసుకోవచ్చని సూచన



కారులో లేదా బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు చాలామంది వాంతులు, కళ్లు తిరగడం వంటి సమస్యలను ఎదుర్కొంటారు. ఇక ఎగుడుదిగుడు, ఘాట్ల రోడ్లలోనైతే పరిస్థితి మరీ ఘోరంగా ఉంటుంది. దీంతో కొందరు ప్రయాణాలే మానుకుంటే, మరికొందరు తప్పని పరిస్థితుల్లో ప్రత్యామ్నాయాన్ని వెదుక్కుంటారు. మరి, ఈ పరిస్థితికి కారణమేంటి? అంటే.. ప్రయాణ సమయంలో కొందరికి చెవి లోపల ఉండే లాబ్రింథైన్, యూట్రికెల్ భాగాలు మెదడుకు సంకేతాలు సరిగా అందించకపోవడమేనట! వైద్య పరిభాషలో దీన్ని మోషన్ సిక్?నెస్?గా పిలుస్తారని నిపుణులు చెబుతున్నారు. చిన్నపాటి చిట్కాలు పాటిస్తే ఈ సమస్య పరిష్కారమవుతుందని సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! వెనక సీట్లో వద్దు : పరిశీలనగా చూస్తే 90 శాతం మంది వెనక సీట్లో కూర్చున్న వారే వాంతులు చేసుకుంటారు. ఈ సమస్య ఉన్నవాళ్లు ముందు సీట్లో కూర్చోవాలంటున్నారు నిపుణులు. వెనక సీట్లో కూర్చోవడం వల్ల వాహన వేగం ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తుందని చెబుతున్నారు. ఇది మానసికంగా ఇబ్బంది కలిగిస్తుందని పేర్కొంటున్నారు. ముందు సీట్లో కూర్చోవడం ప్రభావవంతంగా ఉంటుందని అధ్యయనం పేర్కొంది. ఫోన్ చూడొద్దు : కాస్త సమయం దొరికినా సెల్?ఫోన్?కు అతుక్కుపోతుంటారు. మోషన్ సిక్?నెస్ ఉన్న వాళ్లు ప్రయాణంలో ఫోన్?కు దూరంగా ఉండడమే మంచిదంటున్నారు నిపుణులు. ఎందుకంటే, వాహనం కదులుతూ ఉంటే మెదడుకు అందే సంకేతాలు తికమక కలిగిస్తాయని చెబుతున్నారు. నడకతో అల్జీమర్స్?కు చెక్ పెట్టొచ్చా? - అధ్యయనాలు ఏం చెబుతున్నాయంటే! గాలి ధారాళంగా : కారులో స్వచ్ఛమైన గాలి లేకపోయినా వాంతులవుతుంటాయి. ప్రయాణంలో కాస్త ఇబ్బందిగా ఉంటే, కారు కిటికీ తెరిచి, బయట కాస్త స్వచ్ఛమైన గాలికి సేదతీరాలంటున్నారు నిపుణులు. గాఢమైన పెర్?ఫ్యూమ్, మసాలా వాసనలు లేకుండా చూడాలని చెబుతున్నారు. ప్రయాణం మధ్యలో విరామం తీసుకోవాలని పేర్కొంటున్నారు. కిందికి దిగి కాసేపు నడవాలంటున్నారు. అలాగే, తాజా గాలి పీల్చుకోవాలని సూచిస్తున్నారు. తేలికపాటి ఆహారం : ప్రయాణానికి ముందు లేదా ప్రయాణ సమయంలో భారీ భోజనం చేయకపోవడం మంచిదని సూచిస్తున్నారు. అదేవిధంగా కారంగా ఉండే ఆహారాలు తినవద్దని అష్త్రం అధ్యయనం పేర్కొంది. అదే సమయంలో ఆహారం తీసుకోకుండా ఉంటే వికారం ఉండే ఛాన్స్ ఉందంటున్నారు. అందుకే తేలికపాటి పోషకాహారాన్ని తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. నీరు తాగారా? : డీహైడ్రేషన్ వల్ల కూడా వాంతులు అవుతాయని నిపుణులు చెబుతున్నారు. ప్రయాణ సమయంలో నీరు, ద్రవ పదార్థాలు పుష్కలంగా తీసుకోవాలని అధ్యయనం పేర్కొంది. అలాగే, ప్రయాణం చేసేటప్పుడు ఆల్కహాల్, కెఫిన్ కలిగిన పానీయాలను పరిమితం చేసుకోవాలని తెలిపింది. చిన్ని చిన్ని చిట్కాలు : ప్రయాణ సమయంలో నిమ్మకాయ దగ్గర పెట్టుకోవాలంటున్నారు నిపుణులు. వికారం అనిపించినప్పుడు వాసన చూస్తే తాజా అనుభూతి కలుగుతుందని చెబుతున్నారు. తులసి ఆకులను నమలడం వల్ల ఉపశమనం కలుగుతుందని పేర్కొంటున్నారు. నిమ్మ, పుదీనా రసాన్ని ఒక సీసాలో నింపి.. నల్ల ఉప్పును వేసుకుని ప్రయాణంలో అప్పుడప్పుడూ తాగుతుండాలని సూచిస్తున్నారు. గ్లాసు నీళ్లలో కొద్దిగా జీలకర్ర పొడి కలిపి ప్రయాణానికి ముందు తాగడం లేదా అల్లం టీ తాగినా కాస్త ఉపశమనం ఉంటుందని సలహా ఇస్తున్నారు. అల్లం టీ తాగడం వల్ల కడుపు ఉబ్బరం తగ్గుతుందని అధ్యయనం పేర్కొంది. పిప్పరమింట్ ఎసెన్షియల్ ఆయిల్ లేదా పుదీనా ఆకుల వాసన పీల్చడం మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు తరచూ ప్రయాణాలు చేసేవారు పరగడుపున రెండు లేదా మూడు గ్రాముల శొంఠి పొడి తీసుకోవాలి. లేకుంటే జీలకర్ర, లవంగాలు, మిరియాలు, ఉసిరి సమాన భాగాలుగా తీసుకొని, పొడిచేసి తేనెతో కలిపి తీసుకోవాలి- మాధవీ కల్యాణి, భీమవరం ప్రాంతీయ ఆసుపత్రి వైద్యురాలు బ్యాండ్లు ఉన్నాయి : కారులో దూర ప్రయాణాలకు వెళ్లేవారికి మోషన్ సిక్?నెస్ బ్యాండ్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులోని బటన్?ను నొక్కితే నాడీభాగంలో ఒత్తిడి ఏర్పడి వికారం, తలనొప్పి తగ్గుతాయంటున్నారు. ఈ బ్యాండ్లను చేతికి ఎంత సేపు పెట్టుకున్నా ఎలాంటి అసౌకర్యమూ లేకుండా ఉంటుందని చెబుతున్నారు. ఈ క్రమంలో అవోమైన్, డ్రామామైన్ వంటి ఔషధాలతో ఉపశమనం కలుగుతుందని పేర్కొంటున్నారు. అయితే, ఇవి వాడేందుకు డాక్టర్ల సూచన తప్పనిసరంటున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# 'సలార్' తర్వాత ఓజీ ది గ్రేట్ : శ్రీయా రెడ్డి





ఓజీలో తన పాత్ర ప్రత్యేకత గురించి శ్రీయా రెడ్డి ఏదీ దాచడం లేదు. ఈ పాత్ర చాలా వాస్తవికమైనది.. కఠినమైనది అని అభివర్ణించారు. పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ తెరకెక్కిస్తున్న గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా ఓజీ రాక కోసం అభిమానులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. ఎట్టకేలకు ఈ నెల చివరిలో సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. దే కాల్ హిమ్ ఓజీ- ఈ సీజన్ మోస్ట్ అవైటెడ్ చిత్రంగా సంచలనాలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటించిన శ్రీయా రెడ్డి మాట్లాడుతూ.. -సలార్ తర్వాత ఇటీవల కాలంలో పోషించిన అత్యంత ప్రామాణికమైన నటప్రదర్శన ఓజీలో చూస్తారని తెలిపారు. ఓజీలో తన పాత్ర ప్రత్యేకత గురించి శ్రీయా రెడ్డి ఏదీ దాచడం లేదు. ఈ పాత్ర చాలా వాస్తవికమైనది.. కఠినమైనది అని అభివర్ణించారు. ఇది కమర్షియల్ డ్రామా అయినా కానీ, నా లుక్స్- పెర్ఫార్మెన్స్ రెండింటిలోనూ వాస్తవానికి దగ్గరగా ఉండటం సంతోషాన్నిచ్చిందని తెలిపింది.945 మందికి ఫుడ్ పంపిణీ వయసు, శరీరం బయటికి కనిపించే ప్యాకేజీలను నేను చూడను.. నేను ప్రామాణికమైన, అర్థవంతమైన, ఎగ్జయిట్ చేసే పాత్రలను పోషించగలిగినంత కాలం పాత్ర వయస్సు లేదా శారీరక స్వరూపం పట్టించుకోను అని తెలిపారు. కాంప్లికేటెడ్ లేదా డీటెయిల్డ్ పాత్రలను ఇష్టపడతానని అన్నారు. ప్రభాస్ సలార్ చిత్రంలో రాధా రామ మన్నార్ అనే డెప్త్ ఉన్న పాత్రలో నటించింది. ఓజీలో పాత్ర అంతకుమించి అలరిస్తుందని శ్రీయా రెడ్డి ప్రామిస్ చేస్తున్నారు. ఓజీలో పవన్ ఓజాస్ గంభీర అనే పాత్రలో నటిస్తున్నారు. విదేశాల నుంచి ముంబైకి భారీ మిషన్‌పై వచ్చే గ్యాంగ్ స్టర్ గా పవన్ నటిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్ మహిళా కథానాయికగా నటించగా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి విలన్ ఓమి భావు పాత్రలో నటించారు. థమన్ సంగీతం అందించిన మూడు పాటలు విడుదల చేయగా అద్భుత స్పందన వచ్చింది.

## అమరన్ తో భారీ హిట్.. కానీ ఇప్పుడు నో సౌండ్.



రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటించిన సినిమాలో విద్యుత్ జమ్వాల్, బిజు మీనన్, విక్రాంత్, షబీర్ కల్లరక్కల్ కీలక పాత్రలు పోషించారు. కోలీవుడ్ యంగ్ హీరో శివ కార్తికేయన్.. రీసెంట్ మూవీతో ఎలాంటి హిట్ అందుకున్నారో అందరికీ తెలిసిందే. 2014లో జమ్ముకశ్మీర్ లో ఉగ్రవాదులతో పోరాటం చేస్తూ అసువులు బాసిన వీరుడు మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథతో రూపొందిన ఆ సినిమా ఆడియన్స్ ను విపరీతంగా అలరించింది. రూ.335 కోట్లు సాధించింది. ఆ తర్వాత నెట్ ఫ్లిక్స్ ఓటీటీలోకి వచ్చి కూడా మంచి రెస్పాన్స్ అందుకుంది. దీంతో శివకార్తికేయన్ అప్ కమింగ్ చిత్రాలపై అందరి ఫోకస్ పడింది. ఇప్పుడు ఆయన మదరాసి మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సెప్టెంబర్ 5వ తేదీన సినిమా విడుదల కానుంది. యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్టైనర్ గా మదరాసిని ఏఆర్ మురుగదాస్ తెరకెక్కించారు. రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటించిన సినిమాలో విద్యుత్ జమ్వాల్, బిజు మీనన్, విక్రాంత్, షబీర్ కల్లరక్కల్ కీలక పాత్రలు పోషించారు. శ్రీ లక్ష్మీ మూవీస్ బ్యానర్‌పై ఎన్. శ్రీలక్ష్మి ప్రసాద్ నిర్మించారు. అయితే అమరన్ వంటి విజయం తర్వాత శివకార్తికేయన్ నటిస్తున్న సినిమా కావడంతో ఆడియన్స్, అభిమానులు అంతా అంచనాలు పెట్టుకున్నారు. అదే సమయంలో ప్రముఖ దర్శకుడు మురుగదాస్ కు కమ్ బ్యాక్ మూవీ అవుతుందని అంచనా వేశారు. ఎందుకంటే తుపాకీ, కత్తి, గజినీ వంటి బ్లాక్ బస్టర్ హిట్స్ ను సొంతం చేసుకున్న ఆయన.. కొంతకాలంగా సరైన హిట్ ను అందుకోలేకపోతున్నారు. అందుకే ఇప్పుడు మదరాసితో అలరిస్తారని.. కమ్ బ్యాక్ ఇస్తారని సినీ ప్రియులు ఊహించారు. అదంతా బాగానే ఉన్నా.. ఇప్పుడు సినిమాపై ఎలాంటి సౌండ్ లేదు. రిలీజ్ కు మరికొన్ని గంటల సమయమే ఉన్నా.. పెద్దగా మూవీ సందడి కనపడడం లేదు. తెలుగులో అలా అనుకుంటే కోలీవుడ్ లో పరిస్థితి అలాగే ఉంది. అక్కడ ఆయనకు మంచి క్రేజ్ ఉన్నా కూడా సినిమాపై బజ్ యావరేజ్ గా ఉందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అమరన్ తో రూ.300 కోట్ల హిట్ అందుకున్నా ఇప్పుడు సౌండ్ లేకపోవడం గమనార్హం. ఆ రేంజ్ హైప్ లేకపోవడం కాస్త కలవరపెట్టే విషయం. దీంతో అమరన్ కు వచ్చిన ఓపెనింగ్స్.. ఇప్పుడు రావడం కష్టంగా ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మౌత్ టాక్ పాజిటివ్ గా.. స్ట్రాంగ్ గా ఉంటే తప్ప సాలిడ్ వసూళ్లు రాబట్టదని అంచనా వేస్తున్నారు. మరి ఏం జరుగుతుందో.. సినిమా ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## మరీ ఇంత 'ఎ' కంటెంట్ అవసరమా..?




ఎ సర్టిఫికెట్ వస్తే యూత్ ఆడియన్స్ ఖచ్చితంగా థియేటర్లకు క్యూ కడుతారని, ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా అలవాటే అన్నట్లుగా మాట్లాడు తున్నారు. కమర్షియల్ సినిమా అంటే మినిమం యూ/ఎ సర్టిఫికెట్ ఉండాల్సిందే అనేది ప్రస్తుత మాట. ఇక పెద్ద హీరోలు, ఇంకాస్త గట్టి కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటే ఎ సర్టిఫికెట్ రావాల్సిందే. గతంలో తమ సినిమాలకు ఎ సర్టిఫికెట్ వస్తే ఎక్కడ ఫ్యామిలీ ఆడియన్స్ దూరం అవుతారో అనే భయం ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం సినిమా వారి తీరు మారింది. ఎ సర్టిఫికెట్ వస్తే యూత్ ఆడియన్స్ ఖచ్చితంగా థియేటర్లకు క్యూ కడుతారని, ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా అలవాటే అన్నట్లుగా మాట్లాడుతున్నారు. హింసాత్మక సన్నివేశాలు, రక్తపాతం కనిపించే సన్నివేశాలు ఈ మధ్య కాలంలో సినిమాల్లో చాలా కామన్ అయింది. ఒకప్పుడు ఎ సినిమా అంటే అడల్ట్ కంటెంట్ మూవీ అనేది. కానీ ఇప్పుడు యాక్షన్ సీన్స్ కి కూడా ఎ ఇస్తున్నారు అంటే ఏ స్థాయిలో హింసను ఆ సినిమాల్లో చూపిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. బాలీవుడ్ నుంచి మరో భారీ యాక్షన్ మూవీ.. ఆ మధ్య వచ్చిన కొన్ని యాక్షన్ సినిమాలకు ఎ సర్టిఫికెట్ రావడం ద్వారా మంచి వసూళ్లు నమోదు అయ్యాయి. బాలీవుడ్‌తో పోల్చితే ఈ మధ్య కాలంలో సౌత్ ఇండియాలో ఎక్కువగా హింస ఉంది. సింపుల్ సినిమాలు తీసే మలయాళం ఇండస్ట్రీ వారు సైతం ఎ సినిమాలను తీస్తున్నారు అంటే ఏ స్థాయిలో ప్రేక్షకులు యాక్షన్‌ను ఇష్టపడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. హింసాత్మక సన్నివేశాలను కొందరు ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు.. కొందరు నార్మల్‌గా తీసుకుంటారు. ఓవరాల్‌గా హింస ఉండటం వల్ల పబ్లిసిటీ దక్కుతుంది, అంతే కాకుండా ప్రేక్షకుల అటెన్షన్‌ను ఎక్కువగా దక్కించుకోవచ్చు. అందుకే ఎ కంటెంట్ సినిమాలు ఈ మధ్య కాలంలో బాలీవుడ్‌లోనూ కామన్ అవుతున్నాయి అంటూ సినీ విశ్లేషకులు, ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. టైగర్ ష్రాఫ్ హీరోగా బాఘీ 4 మూవీ బాలీవుడ్ నుంచి రాబోతున్న బాఘీ ఫ్రాంచైజీ మూవీ బాఘీ 4 పై అంచనాలు భారీగా ఉన్నాయి. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకున్న బాఘీ ఫ్రాంచైజీ సినిమాలకు ఏమాత్రం తీసి పోకుండా బాఘీ 4 సినిమాను రూపొందించారు. కానీ ఇప్పటి వరకు లేని విధంగా బాఘీ 4 సినిమాలో హింసాత్మక సన్నివేశాలు చాలానే ఉన్నాయట. సెన్సార్ నుంచి వచ్చిన సమాచారం ప్రకారం సినిమాలోని కొన్ని సీన్స్‌ను చూసి మరీ ఇంత హింస అవసరమా అన్నట్లుగా ప్రశ్నించారట.

## విలనీగా అనుష్క సిద్ధం..ఛాన్స్ తీసుకునేది ఎవరు?



స్వీటీ అనుష్క ను వెండి తెరపై హీరోయిన్ గా చూసాం. కమర్షియల్ చిత్రాల్లో తానేంటే రుజువు చేసింది. స్వీటీ అనుష్క ను వెండి తెరపై హీరోయిన్ గా చూసాం. కమర్షియల్ చిత్రాల్లో తానేంటే రుజువు చేసింది. 'అరుంధతి', 'భాగమతి' లాంటి చిత్రాల్లో సోలో నాయికగా సత్తా చాటడం చూసాం. %-%బాహుబలి%-% ఫ్రాంచైజీలో యువరాణిగా అలరించింది. టాలీవుడ్ లో దాదాపు స్టార్ హీరోలందర్నీ కవర్ చేసింది. చిరంజీవి, బాలయ్య, పవన్ కళ్యాణ్ తప్ప అందరితో నటించింది. కమర్షియల్ హీరోయిన్ గా అనుష్క కొత్తగా సాధించాల్సింది ఇక్కడేం లేదు. వైవిధ్యమైన చిత్రాలు..పాత్రలతో ప్రయోగాలు చేయడం తప్ప! అంతకు మించి స్వీటీ తెపై చెప్పాల్సింది ఏమీ లేదు. రొటీన్ పాత్రలతో బోర్ ఫీలైన నటి: అందుకే తనలో రెండవ కోణాన్ని తెరపైకి తేవడానికి తాను కూడా సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది. హీరోయిన్ పాత్రలు పోషించి తాను కూడా బోర్ ఫీలవుతుంది. అందుకే వాటికి భిన్నంగా ఉండే ప్రతి నాయిక పాత్రలు పోషించాలని ఉందన్న విషయాన్ని ఓపెన్ గా షేర్ చేసింది. అవును ఈ సంగతి తానే స్వయంగా రివీల్ చేసింది. వెండి తెరపై విలనీగా అలరించాలని ఉందని మనసులో మాటను బయట పెట్టింది. ఈ తరహా పాత్రలకు అనుష్క అన్నిరకాలుగా అర్హురాలే. ఎత్తుకు ఎత్తు..బరువుకు బరువు గల నటి. వాళ్లిద్దరి తర్వాత ఆమె: ప్రతి నాయిక ఆహార్యంలోనూ అదిరిపోతుంది. ఆమె ఇమేజ్ కు తగ్గ విలనీ పాత్ర పడిందంటే? అందులో అనుష్క మంచి నటిగా ఆరితేరుతుంది. అసలే టాలీవుడ్ లో విలన్ల కొరత ఉండనే ఉంది. అందులోనూ లేడీ విలన్లు అంటే ఒక్కరూ కూడా కనిపించదరు. అనుష్క లాంటి నటి విలన్ అయితే చాలా మందిని రీప్లేస్ చేస్తుంది. మేల్ విలన్స్ ను చూసి చూసి తెలుగు ప్రేక్షకులు కూడా బోర్ ఫీలవుతున్నారు. రమ్య కృష్ణ తర్వాత నీలాంబరి రేంజ్ లో ఎవరూ సక్సెస్ అవ్వలేదు. ఎవరు తీసుకుంటారా ఛాన్స్: ఆ తర్వాత కొంత మంది నటీమణులు నెగిటివ్ పాత్రలు పోషించారు గానీ పెద్దగా పండలేదు. రమ్యకృష్ణ తర్వాత తమిళ నటి వరలక్ష్మి కొన్ని చిత్రాల్లో ది బెస్ట్ పెర్ఫార్ మెన్స్ తో అదర గొట్టింది.

## కూలీ ఓటీటీలోకి వచ్చేదప్పుడే!

కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా కూలీ. ఈ సినిమాలో భారీ తారాగణం నటించింది. బాలీవుడ్ నుంచి అమిర్ ఖాన్ ఈ సినిమాలో ఓ గెస్ట్ రోల్ చేయగా, టాలీవుడ్ నుంచి కింగ్ నాగార్జున కూలీలో విలన్ గా నటించారు. కన్నడ స్టార్ ఉపేంద్ర, మలయాళ నటుడు సౌబిన్ షాహిర్ కూలీలో కీలక పాత్రల్లో నటించారు.భారీ క్యాస్టింగ్ తో తెరకెక్కిన ఈ సినిమాపై రిలీజ్ కు ముందు భారీ అంచనాలున్నాయి. కోలీవుడ్ నుంచి మొదట రాబోయే రూ.1000 కోట్ల సినిమా ఇదేనని కూలీ సినిమాపై చాలానే ఆశలు పెట్టుకున్నారు తమిళ ఆడియన్స్. కానీ రిలీజ్ తర్వాత వారి అంచనాలన్నీ తారుమారయ్యాయి. కూలీ సినిమాకు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం దక్కలేదు.దీంతో ఈ సినిమాకు మిక్స్ టాక్ వచ్చింది. అయితే టాక్ ఎలా ఉన్నా కూలీ మూవీ వరల్డ్ వైడ్ గా రూ.500 కోట్లు వసూలు చేసింది. ఆగస్ట్ 14న ప్రేక్షకుల ఇండిపెండెన్స్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చిన కూలీ సినిమా బాక్సాఫీస్ వద్ద యావరేజ్ గా నిలవగా, ఈ సినిమా ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని ఓ వర్గం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ నేపథ్యంలోనే కూలీ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ గురించి అప్డేట్ వచ్చింది. సెప్టెంబర్ 11నుంచి ప్రైమ్ వీడియోలో కూలీ సినిమా రిలీజ్ కానున్నట్టు మేకర్స్ వెల్లడిస్తూ ఓ స్పెషల్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూలీ సినిమా సెప్టెంబర్ 11 నుంచి స్ట్రీమింగ్ కానుందని ప్రైమ్ వీడియో వెల్లడించింది. శృతి హాసన్, సత్యరాజ్ కీలకపాత్రలో నటించిన కూలీ సినిమాలో పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ చేయగా సన్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మించిన విషయం తెలిసిందే.




## మా ఇద్దరికీ చాలా పోలీకలున్నాయి



దుల్కర్ సల్మాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఎంతో మంది అమ్మాయిలకు రాకుమారుడు ఈయన. దుల్కర్ సల్మాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఎంతో మంది అమ్మాయిలకు రాకుమారుడు ఈయన. మలయాళ హీరో అయినప్పటికీ తెలుగులోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు దుల్కర్. ఓకే బంగారం సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన దుల్కర్ అప్పట్నుంచి తన ప్రతీ సినిమానూ తెలుగులోకి డబ్ చేస్తూ వస్తున్నారు. టాలీవుడ్ లో వరుస హిట్లతో దూసుకెళ్తున్న దుల్కర్ తెలుగులో తనకు మంచి ఆదరణ ఉందని గుర్తించిన దుల్కర్ మహానటి సినిమాలో జెమినీ గణేషన్ గా జీవించి ఎంతో మందిని మెప్పించారు. తర్వాత సీతారామం సినిమాతో రామ్ గా ఎంతో మంది మనసుల్ని గెలుచుకున్న దుల్కర్, రీసెంట్ గా లక్కీ భాస్కర్ తో మరో మంచి సక్సెస్ ను అందుకుని సక్సెస్‌ఫుల్ గా దూసుకెళ్తున్నారు. అయితే ఓ వైపు హీరోగా నటిస్తూనే దుల్కర్ తన బ్యానర్ లో సినిమాలు నిర్మిస్తారనే విషయం తెలిసిందే. సూపర్ హిట్ గా దూసుకెళ్తున్న కొత్త లోక తాజాగా దుల్కర్ తన సొంత బ్యానర్ అయిన వేఫేరర్ ఫిల్మ్స్ లో కొత్త లోక అనే సినిమాను తెరకెక్కించగా ఆ సినిమా సూపర్ హిట్ గా నిలిచి మంచి కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద దూసుకెళు తుంది. కేవలం మలయాళంలోనే కాకుండా తెలుగులో కూడా ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుంది. రీసెంట్ గా ఈ సినిమా సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించగా అందులో దుల్కర్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆ హీరోయిన్ నాకు చెల్లి దుల్కర్ లాంటి అందమైన హీరో ఓ హీరోయిన్ గురించి మాట్లాడుతూ ఆమె తన చెల్లి లాంటిదన్నారు. కొత్త లోక హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ తనకు చెల్లి లాంటిదని, గత జన్మలో తామిద్దరూ ట్విన్స్ గా పుట్టి ఉంటామని అన్నారు. తనకు, కళ్యాణికి సేమ్ వర్రీస్, సేమ్ ఇన్‌సెక్యూరిటీస్ ఉంటాయని, చాలా విషయాల్లో ఇద్దరం సిమిలర్ గా ఉంటామని దుల్కర్ చెప్పగా ఇప్పుడాయన మాటలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక కొత్త లోక సినిమా విషయానికొస్తే డొమినిక్ అరుణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్ట్ 28న రిలీజైంది. ఫస్ట్ షో నుంచే ఈ మూవీకి మంచి టాక్ రాగా, మొదటి రోజే కొత్త లోక రూ.2.7 కోట్లు కలెక్ట్ చేసింది. సుమారు రూ.30 కోట్లతో తెరకెక్కిన ఈ సినిమా ఇప్పటికే నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లకు భారీ లాభాల్ని తెచ్చిపెట్టింది

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com